నవతెలంగాణ
వరంగల్
1
శనివారం | ఫిబ్రవరి 10, 2024 | www.navatelangana.com

పీవీకి భారతరత్న పట్ల మంత్రి హర్షం



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

భారత మాజీ ప్రధాని, ఆర్థిక సంస్కరణల పితామహుడు, తెలంగాణ ముద్దుబిడ్డ పాములపర్తి వెంకట నరసింహారావు (పివి నర్సింహారావు)కు భారత ప్రభుత్వం దేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్నను ప్రకటించడం పట్ల అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హర్షం వ్యక్తం చేస్తూ ప్రకటన విడుదల చేశారు. అందులో పివి నరసింహారావు కి భారతరత్న అవార్డు దక్కడం యావత్ తెలంగాణజాతికి గర్వకారణమన్నారు. ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా, ప్రధానమంత్రిగా ఏ పదవులు చేపట్టినా ఆ పదవులకు పీవీ.నర్సింహారావు వన్నె తెచ్చారని మంత్రి కొనియాడారు. పివి నరసింహా రావు ప్రధానిగా వుండగా అమలుచేసిన ఆర్థిక సంస్కరణలే నేడు దేశం ప్రపంచంలోనే ఉత్తమఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా నిలిచేందుకు ఉపయోగపడ్డాయన్నారు. రాజకీయ నాయకుడిగానే కాకుండా సాహితీ వేత్తగా, బహుభా షా కోవిదుడిగా తన ప్రజ్ఞా పాటవాలు చాటిన మహనీయుడు పివి అన్నారు. పివిలాంటి అపర చా ణక్యుడు మరొకరు లేరనికీర్తించారు. పివి ఆశయాలసాధనకు ప్రజాప్రభుత్వం అకుంఠితదీక్షతో పనిచేస్తుందన్నారు.

జీడబ్ల్యుఎంసీ ఇన్చార్జి కమిషనర్‌గా రాధికగుప్తా



నవతెలంగాణ-వరంగల్

బల్దియా ఇన్చార్జి కమీషనర్ (అదనపు బాధ్యతలు)గా హన్మకొండ జిల్లా (స్థానిక సంస్థలు) అదనపు కలెక్టర్ రాధికాగుప్తా శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుత కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా వ్యక్తిగత కారణాలపై సెలవుపై వెళ్ళడం వలన అదనపు కలెక్టర్‌కు అదనపు బాధ్యతలు కేటాయిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన ఇన్చార్జి కమీషనర్ ను అదనపు కమీషనర్ లు అనిసుర్ రషీద్, రవీందర్ యాదవ్, పి ఆర్ ఓ అయుబ్ అలీ, డిప్యూటీ కమిషనర్ లు గొడిశాల రవీందర్, కష్ణారెడ్డి, హార్టికల్చర్ అధికారి రమేష్ తదితర అధికారులు కలిసి పూల మొక్కలు, పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

'మహాలక్ష్మి'తో 24 శాతం ఓఆర్

- ఆర్టీసీ అధికారుల్లో హర్షం..



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఆర్టీసి వరంగల్ రీజియన్‌లో ఆక్యుపెన్సీ రేషియో (ఓఆర్) పెరిగింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 9ఆర్టీసి డిపోలున్నాయి. 2023 జనవరిలో 66శాతం ఆక్యుపెన్సీ రేషియో వుండగా, 2024 జనవరిలో 90 శాతం ఆక్యుపెన్సీ రేషియో వచ్చింది. 'మహాలక్ష్మి' మహిళలకు ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణంతో 24 శాతం ఆక్యుపెన్సీ రేషియో పెరిగింది. వరంగల్ 1, వరంగల్ 2, హన్మకొండ, పరకాల, జనగామ, మహబూబాబాద్, భూపాలపల్లి, పరకాల, నర్సంపేటలలో ఆర్టీసి డిపోలున్నాయి. ఈపథకం అమలుతో మహిళా ప్రయాణీకుల సంఖ్య గణనీయంగా పెరిగింది. రాష్ట్ర ప్రభుత్వం 'మహాలక్ష్మి' మహిళలకు ఆర్టీసిలో ఉచిత ప్రయాణం పథకం అమలుతో ఆర్టీసిలో ఆక్యుపెన్సీ రేషియో (ప్రయాణీకుల సంఖ్య) పెరిగింది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు ముందు రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ప్రకటించారు. ఇందులో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగానే తొలుత 'మహాలక్ష్మి' పథకంలో భాగంగా ఆర్టీసిలో మహిళలకు ఉచిత ప్రయాణం ప్రారంభించారు. ఇప్పటి వరకు ఆర్టీసి వరంగల్ రీజియన్‌లో 1కోటీ 10 లక్షల మంది ప్రయాణీకులు జీరో టికెట్‌పై ప్రయాణించారు. ఆర్టీసి బస్సులో ప్రయాణిస్తున్న మహిళలకు జీరో టికెట్‌ను కండక్టర్లు ఇస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 9 ఆర్టీసి డిపోలున్నాయి. ప్రతి డిపోలో ఆక్యుపెన్సీ రేషియో పెరిగినట్లు ఆర్టీసి అధికారులు చెబుతున్నారు.

పెరిగిన ఆక్యుపెన్సీ రేషియో

ఆర్టీసిలో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం అమలు ప్రారంభమైన నేపథ్యంలో వరంగల్ ఆర్టీసి రీజియన్‌లో ఆక్యుపెన్సీ రేషియో పెరిగింది. 2023 జనవరి మాసంలో 66 శాతం ఆక్యుపెన్సీ రేషియో వుండగా, 2024 జనవరిలో 90 శాతానికి పెరిగింది. దీంతో ఆర్టీసి అధికారుల్లో హర్షాతిరేకం వ్యక్తమవుతుంది. ఈ పథకం అమలుతో 24 శాతం ఆక్యుపెన్సీ రేషియో పెరగడం గమనార్హం.

బస్సుల్లో మహిళా ప్రయాణీకుల సంఖ్య అధికం

ఆర్టీసి బస్సుల్లో 'మహాలక్ష్మి' పథకం అమలుతో మహిళా ప్రయాణీకుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఒరిజినల్ ఆధార్‌కార్డును చూపించగానే మహిళలకు కండక్టర్లు జీరోటికెట్ జారీ చేస్తున్నారు. దీంతో బస్సుల్లో మహిళా ప్రయాణీకులు అధికంగా పెరగడంతో బస్సులు కిక్కిరిసి కనిపిస్తున్నాయి. అటు ఆర్టీసి సిబ్బంది, ఇటు అధికారుల్లోనూ ఓఆర్ పెరగడంతో హర్షం వ్యక్తమవుతుంది.

తునికాకు టెండర్‌లను వెంటనే పిలవాలి

నవతెలంగాణ-నర్సంపేట

తునికాకు టెండర్‌లను వెంటనే పిలువాలని సీపీఐఎంఎల్ (న్యూడెమొక్రసీ) డివిజన్ కార్యదర్శి ఎలగంటి రాజేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం అఖిల భారత రైతు కూలి సంఘం, నూడెమొక్రసీ ఆధ్వర్యంలో ఎఫ్ఆర్వో కిరణ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ నర్సంపేట, నల్లబెల్లి, ఖానాపురం మండలాలతో పాటు రెడ్లవాడ తదితర ప్రాంతాల్లో కిందటేడాది తునికాకు టెండర్‌లు పిలువకపోవడం వల్ల గిరిజనులు, ఇతర పేదలు ఉపాధి కోల్పోయారన్నారు. గతంలో తునికాకు సేకరించిన కూలీలకు పెండింగ్‌లోని బోనస్ చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిళి ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు రాచర్ల బాలరాజు, డివిజన్ కార్యదర్శి జక్కుల తిరుపతి, బుర్ర వీరస్వామి, కొంపెల్లి సాంబయ్య, బిగిని రవి తదితరులు పాల్గొన్నారు.

బకాయిలను విడుదల చేయాలి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యాదల్ల శరత్



నవతెలంగాణ-వరంగల్

పెండింగ్ స్కాలర్ షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ల్యాదల్ల శరత్ బాబు అన్నారు. వరంగల్ సీకేఎం కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో పెండింగ్ స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలన్నారు. గత మూడేళ్లు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను గత ప్రభుత్వం అందించలేదన్నారు. నూతన ప్రభుత్వం విద్యరంగానికి అధిక బడ్జెట్ కేటాయించాలని, అలాగే గురుకులాలకు, సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించి, మెస్‌కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు హరీష్, సాగర్, మౌటం శివ కుమార్, సంతోష్, రాజేష్, నీవిల్, అభిరామ్, ప్రభాస్, ఖలీల్‌లు పాల్గొన్నారు.

గృహజ్యోతి అమలుకు సమాచార సర్వే

నవతెలంగాణ-పర్వతగిరి

గృహజ్యోతి పథకం అమలులో భాగంగా టీఎస్ ఎన్‌పీడీసీఎల్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు సమాచార ధ్రువీకరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పర్వతగిరి ఏడిఈ చంద్రమౌళి శుక్రవారం తెలిపారు. ఎన్‌పిడీసీఎల్ సిబ్బంది ప్రజాపాలన దరఖాస్తు రసీదు, ఆహార భద్రత కార్డు (రేషన్‌కార్డు) నెంబర్, ఆధార్ కార్డు నెంబర్‌లు అందించాలన్నారు. ఒకవేళ ఏదైనా కారణం వల్ల సంబంధిత సిబ్బంది వచ్చినపుడు మీరు అందుబాటులో లేనట్లయితే పైన తెలిపిన వివరాలను మీ దగ్గరలో గల విద్యుత్ సహాయ ఇంజనీర్ కార్యాలయంలో, విద్యుత్ సహాయ గణక అధికారి కార్యాలయంలో మీ వరాలను ధృవీకరించుకోవాలని ఏడీఈ తెలిపారు.

'పీఎం విశ్వకర్మ యోజన' సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్



నవతెలంగాణ-వరంగల్

చేతివృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారందరూ ప్రధానమంత్రి విశ్వకర్మయోజన పథకాన్ని సద్వి నియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం క్షేత్రస్థాయిలో పకడ్బందీ అమలుపై సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ డీఎఫ్ఎ శివరాం ఆధ్వర్యంలో జరిగిన ప్రధా నమంత్రి విశ్వకర్మ యోజన పథకం అవగాహన సదస్సుకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంప్రదాయ కులవృత్తులను లాభదాయకంగా మార్చడం, కులవృత్తి, చేతివృత్తిదారుల సంక్షేమం, ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందించేందుకు ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. వడ్రంగి, కమ్మరి, కుమ్మరి, మంగళి, రజక, వడ్డెర, ఔసలి, కంసాలి, దర్జీ వంటి చేతివృత్తులపై ఆధారపడి జీవించే వారికి ఈ పథకంలో ఆర్థికసాయం అందిస్తారన్నారు. లబ్ధిదారులు తమ వివరాలను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఆధార్‌కార్డు, బ్యాంకు పాసుపుస్తకం, రేషన్‌కార్డువంటి ధ్రువీకరణ పత్రాలతో డాక్యుమెంట్లు, ఆధార్‌తో లింక్ అయిన మొబైల్ ఫోన్ నంబర్ జతచేసి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు మైనార్టీ ఫైనాన్స్ కార్పొ రేషన్ ఈడీ కార్యాలయంలోని కామన్‌సర్వీస్ సెంటర్స్, **pmviswakarma.gov.in** వెబ్‌సైట్ నందు సంప్రదించాలని తెలిపారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైనవారిని ఎంపిక చేసి శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. లబ్ధిదారులకు 5శాతం వడ్డీతో రూ.3 లక్షల వరకు రుణ సహాయం అందించనున్నట్లు తెలిపారు. అనంతరం హైదరాబాద్ బాలానగర్ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా మంత్రిత్వ శాఖ డీఎఫ్ఎ శివకుమార్, విశ్వకర్మ పథకం ప్రాముఖ్యత, ప్రయోజనాలు, ఆన్‌లైన్లో నమోదు చేసుకొనే విధానాలపై అవగాహన కల్పించారు. అధికారులు ఎస్‌హెచ్‌జీ సభ్యులు, పరిశ్రమల శాఖ అధికారులు, గ్రామ పంచాయతీ సమన్వయంతో ప్రచారం చేయడం వల్ల ఈ పథకం ఎంతో మందికి చేదోడుగా నిలుస్తుందని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి నరసింహమూర్తి, డీపీఓ కల్పన, డీఆర్డీఓ సంపత్‌రావు, జిల్లా బీసీ సంక్షేమ అధికారిని పుష్పలత, పీఎం విశ్వకర్మ యోజన సెంట్రల్ గవర్నమెంట్ డొమెన్ నిపుణులు రాజేశ్వరరావు, శ్రీధర్, పెద్దూరి రాజు సంబంధిత, చేతివృత్తిదారులు పాల్గొన్నారు.

ఆశావర్కర్లకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ డిమాండ్





నవతెలంగాణ-వరంగల్

పెండింగ్‌లో ఉన్న ఆశ వర్కర్ల వేతనాలను వెంటనే ప్రభుత్వం చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ ఆశావర్కర్స్ యూనియన్ సీఐటీయూ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రెండునెలల వేతనం ఇవ్వాలని రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా జిల్లా వైద్యాధికారి కార్యాలయం ముందుధర్నా నిర్వహించారు. రెండునెలల బకాయి వేతనాలు చెల్లించాలని, ఏ ఎన్‌సీ టార్గెట్లను ఎత్తివేయాలని ఫిక్స్‌డ్‌వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిందాబాద్ అంటూ మూడు గంటల పాటు ధర్నా చేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి సీఐ టీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ జిల్లాలో పనిచేస్తున్న ఆశ వర్కర్లకు డిసెంబర్, జనవరి పారితోషికాలు ఇంకా రాలేదన్నారు. గతంలో ప్రతి నెల 2న పారితోషి కాలు ఆశా వర్కర్ల అకౌంట్ లో పడేవన్నారు. ఇప్పుడు రెండు నెలలు దాటినా నేటికీ వేతనాలు రాకపోవడంతో కుటుంబ అవసరాల కోసం అప్పుచేసి బతకాల్సిన దుర్భరపరిస్థితి ఎదురైందని అన్నారు.18ఏళ్ల నుండి ఆశ వర్కర్లుగా పని చేస్తున్న వీరంతా మహిళలు, బడుగు బలహీన వర్గానికి చెందినవారని, వీరికి నేటికీ కనీస వేతనం ఇవ్వడం లేదు,ఫిక్స్ వేతనం కూడా ప్రభుత్వం ఇంకా నిర్ణయం చేయ లేదన్నారు. ప్రభుత్వం చెల్లిస్తున్నవి చాలీచాలని అతి తక్కువ వేతనాలు మాత్రమే ఇస్తున్నారు. ఇవి కూడా సకాలంలో రాకపోవడంతో ఆశాలు అనేక ఆర్థిక ఇబ్బందుల కు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, రెండు నెలల పెండింగ్ పారితోషికాలు తక్షణమే చెల్లించాలని, సమ్మె సందర్భంగా ఆశావర్కర్లకు గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయా లని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పారితోషికం లేని అభయహస్తం, మహాలక్ష్మి తది తర అదనపు పనులను ఆశాలతో చేయించకూడదనీ సమ్మె సందర్భంగా అక్టోబర్ 9న అధికారులు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలన్నారు.

సీఐటీయూ రాష్ట్ర వ ర్కింగ్ కమిటీ సభ్యురాలు కాసు మాధవి మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పారితోషికాలను రూ.18వేలకు పెంచి ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలన్నారు. ఆశాలకు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం ఉద్యోగ భద్రత కల్పించా లని, టీబి స్పూటమ్ డబ్బాలను ఆశాలతో మోయించే పనిని రద్దు చేయాలన్నారు. ఆశాలను ప్రసూతి సెలవుల పైన ఉత్తర్వులు వెంటనే జారీచేయాలన్నారు. ఆశాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు ఇవ్వాలని.మట్టి ఖర్చులు రూ.50 వేలు చెల్లించాలని,ప్రమాద బీమా సౌకర్యం రూ.5 లక్షలు ఇవ్వాలని లేనియెడల పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెకు సంబంధించిన సమ్మె నోటీసును ఏవో కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు యాకూబీ, రజిత, శ్రీవాణి, రమ, పద్మ, శోభ, శ్వేత, పుతిలి, గంగ, జమున, నవమని తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తుల పరిశీలనలో జాప్యంపై జెడ్పీ సీఈవో ఆగ్రహం



నవతెలంగాణ-ఖానాపురం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన అభయ హస్తం ఆరు గ్యారంటీ పథకాలలో భాగంగా గహలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టింది. గహ లక్ష్మీ పథకం ద్వారా 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సబ్సిడీని అర్హులైన ప్రతి మహిళలకు అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రజలు చేసుకున్న అభయ హస్తం దరఖాస్తులను ప్రభుత్వం ఆన్లైన్లో నమోదు చేసింది. గృహలక్ష్మికి సంబంధించి ఆన్లైన్లో పొందుపరిచిన సమాచారం సరియైన సమాచారం లేని వాటిని గుర్తించి పూర్తిస్థాయిలో సమాచారం అందించాలని సంబంధిత అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. అందుకుగాను ప్రత్యేక ప్రజాపాలన యాప్ ను రూపొందించి గ్రామ కార్యదర్శులకు అందుబాటులోకి తెచ్చింది. గ్రామ కార్యదర్శులతో పాటుగా అంగన్వాడి, ఆశ కార్యకర్తలను, వివో ఏలకు ప్రత్యేక లాగిన్ లు ఏర్పాటు చేసి గహలక్ష్మి పథకంలో సరియైన సమాచారం లేని వారి నుండి స్పష్టమైన సమాచారాన్ని అప్ ద్వారా నమోదు చేయాలని సూచించింది. అందులో భాగంగానే శుక్రవారం మండలంలోని ఖానాపురం, బుధరావుపేట గ్రామాలను జిల్లా పరిషత్ సీఈవో రామ్ రెడ్డి సందర్శించి యాప్ పనితీరును పరిశీలించారు. మండలంలో మొత్తం 11800 పైచిలుకు అభయ హస్తం దరఖాస్తులు రాగా, అందులో 3427 దరఖాస్తులు సరియైన సమాచారం లేక యాప్ ద్వారా పూర్తి సమాచారం నమోదు చేయాలని సూచించారు. శుక్రవారం నాటికి కేవలం 326 దరఖాస్తుల మాత్రమే ప్రజా పాలన యాప్ ద్వారా సవరించి నమోదు చేయడంతో సీఈఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం సాయంత్రం వరకు డాటా పూర్తిస్థాయిలో యాప్ నందు నమోదు చేయాలని తెలిపారు. నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత పంచాయతీ కార్యదర్శిలపై, అధికారులపై చర్యలు తీసుకుంటామని జెడ్పీ సీఈవో వారిని ఆదేశించారు. అనంతరం గ్రామపంచాయతీ నర్సరీలను సందర్శించి సంతప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎంపీడీవో సుమనవాని, ఎంపీఓ పసరగొండ రవి, ఖానాపురం గ్రామ ప్రత్యేక అధికారి తహసిల్దార్ కిరణ్, పంచాయతీ కార్యదర్శులు సుప్రజ, రజిత, ఆఫీస్ సబార్డినేట్ షఫీ, తదితర అంగన్వాడీలు, ఆశా వర్కర్లు వివోఏలు ఉన్నారు.

కేంద్ర బీజేపీ కార్పొరేట్ మతతత్వ విధానాలను వ్యతిరేకిద్దాం





నవతెలంగాణ-వరంగల్

ఈనెల 16న దేశవ్యాప్త కార్మిక గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని జీడబ్ల్యుఎంసీ ఓఎస్‌జెఏసి ఆధ్వర్యంలో సమ్మె పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఓఎస్ జెఏసి అధ్యక్షులు పుల్ల రమేష్, గ్రేటర్ మున్సిపల్ సంఘ అధ్యక్షులు పాశం రవి, ఏక్ సుధాకర్ పాల్గొని మాట్లాడుతూ నరేంద్రమోడీ నాయకత్వంలోని కార్పొరేట్ అనుకూల కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక పరిపాలన కొనసాగిస్తుందన్నారు. భారత దేశంలో సహజ వనరులు, ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా స్వదేశీ విదేశీ కార్పొరేట్ శక్తులకు అమ్మేస్తున్న పరిస్థితి ఉందని అన్నారు. ఒకపక్క నిత్యావసర వస్తువుల సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్నా నరేంద్ర మోడీ ఏమాత్రం పట్టించుకో లేదన్నారు. డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్, కూరగాయలు ధరలు పెరుగుతున్న వాటిని అరికట్టడంలో పూర్తిగా విఫలమైందన్నారు. పార్లమెంట్లో మూడు రైతాంగ వ్యతిరేక చట్టాలను నిరంకుశంగా ఆమో దించుకున్నప్పటికీ కార్మిక, కర్షక ఉద్యమంతో ఆ చట్టాలను ఉపసంహరించుకున్నదని అయినా 2015లో నరేంద్ర మోడీ పార్లమెంట్లో ఇచ్చిన కనీస మద్దతు ధర నేటికీ నెరవేరలేదని విమర్శించారు. వ్యవసాయ రంగా నికి, ఆహార ఉత్పత్తులకు, సబ్సిడీలకు భారీగా కోతలు విధించిందన్నారు. విద్యా, వైద్యరంగాన్ని నిర్లక్ష్యం చేస్తుందని ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ ఉద్యమాలపై ఉక్కుపాదం మోపుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ విధా నాలకు వ్యతిరేకంగా పెద్దఎత్తున ఈ జిల్లాలో యావత్ కార్మిక వర్గం పాల్గొని మోడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలను ఉధృతం చేయాలని 2024 ఫిబ్రవరి 16న జరుగు దేశవ్యాప్త కార్మిక గ్రామీణ బందును విజయవంతచేయాలని వరంగల్ మునిసిపల్ ఓఎస్ జేఏసీ పిలుపునిచ్చిది.

ఈ కార్యక్రమంలో పడాల రామ్మూర్తిదాస్, రాజు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

16న గ్రామీణ బంద్ జయప్రదం చేయండి

నర్సంపేట : ఈ నెల 16న గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని ఏఐటీయుసీ రాష్ట్ర అధ్యక్షులు గుపెంల్లి ముతఈశ్వర్ కోరారు. శుక్రవారం పట్టణంలోని పౌరసరఫరా సంస్థ స్టాకిస్టుపాయింట్ వద్ద సమ్మె కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మునీశ్వర్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ఉపాధి దెబ్బతిన్న దన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్‌లకు అ ప్పగించి తీరని అన్యాయంచేస్తుందని తెలిపారు. దీన్ని తిప్పికొట్టేందుకు కార్మికులు పెద్ద సంఖ్య లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు అక్కపెల్లి రమేష్, కావడి మల్లయ్య, సతీష్, కిషోర్, మహేందర్, రవి, చొప్పరి కుమార స్వామి, వీరస్వామి, గొర్రె కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.


అక్రమ నిర్మాణాలను పరిశీలించిన అధికారులు



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని జమాల్‌పురం శివారులోని డబుల్‌బెడ్ రూమ్ ఇండ్ల వద్ద అక్రమ నిర్మాణాలను శుక్రవారం ఎంపీడీవో సంతోష్ కుమార్, ఎంపీఓపాక శ్రీనివాస్ పరిశీలించారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఎలా నిర్మించారని, రూమ్‌లో ఉన్న సామానులన్ని తీసేయాలని సయ్యద్ కరీం కు అలాగే ఆయన తల్లి జరీనా కు చెప్పారు. రెండు రోజులలో బిల్డింగ్ తీసేయాలని, లేకపోతే మేమే తొలగించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రభుత్వ భూముల్లో అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవన్నారు.

విద్యుద్ఘాతంతో మహిళ మృతి



నవతెలంగాణ-నల్లబెల్లి

ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్ తో మహిళ మృతిచెందిన సం ఘటన వేదనగర్‌లో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వేదనగర్ గ్రామానికి చెందిన బైకాని కవిత(35) వ్య వసాయానికి ఉపయోగించే పురుగుమందులు పిచికారి చేసే చార్జింగ్ పంపు వైరు ప్రమాదవశాత్తు ఆమెఎడమ చేతికి తగలగా అక్కడికక్కడే షాక్‌తో మృతి చెందింది. మృతురాలి భర్త రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎస్.నగేష్ తెలిపారు.

పీహెచ్‌సి అధికారికి సమ్మె నోటీస్



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఈనెల 16న జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెకు సహకరించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం కాశిబుగ్గలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ కిరణ్‌కు సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్, ఎస్ హెచ్ ఎం ఆల్ క్యాడర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నాలు మాట్లాడుతూ అర్బన్ హెల్త్ సెంటర్ ఏఎన్ఎమ్, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ ప్రతినిధులు యాకూబ్, సుమలత, మోహన్, సబిత, సంతోష్, శ్రీనివాస్, బాబు తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-పర్వతగిరి

పోస్టల్ సర్వీస్‌లను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవా లని వరంగల్ పోస్టల్ సూపరిం టెండెంట్ ఎస్వీఎల్ఎస్‌రావు సూచించారు. మండల కేంద్రంలోని సబ్ పోస్ట్ ఆఫీస్‌ను శుక్రవారం ఆయన సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.గ్రామీణ ప్రాంతాల ప్రజలకు పోస్టల్ సేవల సిబ్బంది అవగాహన కల్పించి చైతన్య పరచాలని సూచించారు.అలాగే పోస్టల్ సర్వీసులను విస్తరించేలా సిబ్బంది పనిచేయాలని సూచించారు. పోస్టల్ ఎల్ఐసి, ఆర్డీలు, డిపాజిట్లను చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పిఎం మురళీకృష్ణ, పోస్టుమాస్టర్లు నసీరుద్దీన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ క్షేత్రాలను పరిశీలన



నవతెలంగాణ-ఖానాపురం

మండల పరిధిలోని వరిసాగు వ్యవసాయ క్షేత్రాలను జిల్లా శాస్త్రవేత్తలు వీరన్న, సతీష్, చంద్ర శుక్రవారం సందర్శించారు. అనంతరం రైతులకు వారు పలు సూచనలు చేశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో యాసంగివరిలో కాండం తొలు చుపురుగు, ఉల్లికొడు (గొట్టాలు) ఆశిస్తున్నాయని గుర్తించినట్లు తెలిపారు. పొలాల్లో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని, యూరియాను అధిక మోతాదులో వాడకూడదని సూచించారు. నీరు నిల్వ ఉండి పాకుడు ఉన్న పొలాల్లో వేరుకుల్లు, కింది ఆకులు ఎండి పోయినటు గుర్తించినట్లు తెలిపారు. నివారణకు 10కిలోల యూరియాలో 150 గ్రాముల స్ప్రింట్‌ను కలిపి చల్లుకోవాలి సూచించారు. వరి పొలాల్లో జింక్ లోపసవరణకు 2 గ్రా. లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. ఈ క్షేత్రసందర్శనలో ఏఓ భోగ శ్రీనివాస్, ఏఈఓలు సంతోష్, సంధ్య,నాగమణి, రైతులు బొప్పిడి పూర్ణచందర్,ఎడ్ల వాసుదేవరెడ్డి ,పరుచూరి సుబ్బారావు, తోటసతీష్, పోనుగోటి యుగంధర్, రైతులు పాల్గొన్నారు.

ప్రారంభమైన కబడ్డీ పోటీలు



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చౌటపల్లిలో చౌటపల్లి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యం నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను శుక్రవారం స్థానిక ఎంపిడిఓ చక్రాల సంతోష్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసం కోసమే కాకుండా శారీరక పెరుగుదల కు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ పాక శ్రీనివాస్, ఏపిఓ సుశీల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి హుస్సేన్, ఎంపిటిసి మట్టపెల్లి లావణ్య, నిర్వాహకులు గౌరారావు శ్రీనివాస్, నరేష్,కార్తీక్, క్రీడాకారులు పాల్గొన్నారు.

కార్మికుల వేతనాల పెంపు కొరకు సమ్మె నోటీసులు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



చాలీచాలని జీతాలతో కార్మికులకు వేతనాల పెంపు కొరకు ఈనెల 16వ తేదీన సమ్మె చేయడం జరుగుతుందని సీఐటీయూ అధ్యక్షులు రాగుల రమేష్ అన్నారు. శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ మల్లారెడ్డి ఫిబ్రవరి 16న సమ్మె నోటీసులు తెలంగాణ యూనివర్సిటీస్ వర్కర్స్ అండ్ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ అధ్యక్షులు రాగుల రమేష్ యూనివర్సిటీ అధ్యక్షులు రామచందర్ ప్రధాన కార్యదర్శి దేశ్ని రవికుమార్, రాజేందర్ మధు, శోభ సంఘాల రాజు, ఎస్ శ్రీనివాసు తదితరులు అందించారు.

సంక్షేమ వసతిగృహాల విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నవతెలంగాణ-సుబేదారి



జిల్లాలోని అన్ని గురుకుల పాఠశాలలు, కళాశాలలు, సంక్షేమ వసతి గహాల విద్యార్థిని, విద్యార్థుల సంక్షేమంపై ఆయా పాఠశాలలు,కళాశాలల ప్రిన్సిపాల్స్, సంక్షేమ అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలని హనుమకొండ కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని ఎస్సీ, ట్రైబల్, బీసీ, మైనారిటీ సంక్షేమ వసతి గహాలు, గురుకుల పాఠశాలలు, కళాశాలలు, కస్తూర్బా బాలికల పాఠశాలల నిర్వహణపై సమీక్షా సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాధికగుప్తా, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, ఆర్డీవో వైవి.గణేష్, అధికారులు మేన శ్రీను, రాంరెడ్డి,డి ఈ ఓ అబ్దుల్ హై తదితరులు పాల్గొన్నారు.

వివరాలను నమోదును పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ-ఆత్మకూరు

మహాలక్ష్మి పథకం లోని లబ్ధిదారుల వివరాల నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. ఆత్మకూరు మండల కేంద్రంతోపాటు కామారం గ్రామాల్లో కలెక్టర్ పర్యటించారు. ప్రజా పాలనలోని మహాలక్ష్మి పథకం కోసం దరఖాస్తులను చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సర్వే సభ్యులు పరిశీలన చేస్తున్నారు. వారికి కలెక్టర్ ప్రత్యేకంగా పలుసూచనలు చేశారు. అలాగే గ్రామంలోని ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమాలను వివరాలను సంబంధిత అధికారులను అడిగి కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. కామారం గ్రామంలో పల్లెప్రకృతి వనాన్ని కలెక్టర్ పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. లబ్ధిదారుల వివరాల నమోదును త్వరితగతిన పూర్తి చే యాలని అధికారులను ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా పంచా యతీ అధికారి జగదీష్, మండల ప్రత్యేక అధికారి రాజేందర్, ఎంపీడీ వో శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ సంగీత, ఎపివో రాజిరెడ్డి, గ్రా మ కార్యదర్శులు మేడ యాదగిరి మోహన్‌రావు, ఇంటింట సర్వేసభ్యులు షాజిదా బేగం, విజయలక్ష్మి, శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు.

27న ఆర్ట్స్అండ్సైన్స్‌కళాశాలలో జాతీయ సదస్సు

నవతెలంగాణ-సుబేదారి

యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగంలో తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ వారి ఆర్థిక సహకారంతో 'ఫిన్టెక్ విప్లవం - డిజిటల్ యుగంలో ఆర్థిక సేవలను పునర్ నిర్మించడం' అంశంపై మార్చి 27, 28 న రెండురోజుల జాతీయ సదస్సు నిర్వహించడానికి కాకతీయ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ తాటికొండ రమేష్, కళాశాల ప్రిన్సిపాల్ బన్న అయిలయ్య, వైస్ ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ జి.హనుమంతు, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎ.రాజు, సెమినార్ డైరెక్టర్ మాదాసి కనకయ్య, అధ్యాపకులు సెమినార్ బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కామర్స్ విభాగ అధ్యాపకులు డాక్టర్ సావుల సురేష్, డాక్టర్ ఎ.సునీత, డాక్టర్ మయూరి శ్రీవాస్తవ, డాక్టర్ బక్కి శ్రీనివాస్, డాక్టర్ జె.రజిని, డాక్టర్ ఎ.సురేష్, డాక్టర్ కాలూరి సోమశేఖర్, డాక్టర్ ఎం.గిరిప్రసాద్ , కళాశాల అసిస్టెంట్ రిజిస్టర్ సరళ దేవి, పిఆర్ఓ డాక్టర్ ఆదిరెడ్డి, అధ్యాపకులు డాక్టర్ చిర్ర రాజు, డాక్టర్ ఫిరోజ్ పాషా షేక్, డాక్టర్ టి.శేషు, డాక్టర్ భాస్కర్, డాక్టర్ పి.రమేష్, డాక్టర్ మామిడి లింగయ్య, డాక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ కనెక్షన్ వివరాలు అందించాలి


నవతెలంగాణ-శాయంపేట



మహాలక్ష్మి పథకంలో ఆహార భద్రత కార్డు కలిగి అర్హులైన గ్యాస్ వినియోగదారులు గ్యాస్ కనెక్షన్ పూర్తివివరాలను అధికారు లకు అందించి సహకరించాలని మండల స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలలో భాగంగా మహాలక్ష్మి పథకంపై అధికారులు ఇంటింటికి వెళ్లి డాటాను సేకరిస్తున్నారు. మండలంలోని పత్తిపాక, ప్రగతి సింగారం, నేరేడుపల్లి గ్రామాలలో డాటా సేకరణ విధానాన్ని శుక్రవారం మండల స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదా రుల ఇండ్లకు వెళ్లివారి వద్ద నుండి గ్యాస్ కన్స్యూమర్ నెంబర్, ఏజెన్సీ వివరాలు, మొబైల్ నెంబర్‌ను సేకరించి తప్పులను సవరించి ఆన్లైన్లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రంజిత్‌కుమార్, అంగన్వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

ఎస్‌హెచ్‌ఓగా బాధ్యతలు స్వీకరించిన విశ్వేశ్వర్

నవతెలంగాణ-ధర్మసాగర్



ధర్మసాగర్ ఎస్‌హెచ్‌ఓగా డి.విశ్వేశ్వర్ శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను మండలంలోని ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీ నాయకులు, యువజన సంఘాలు ఆయనను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతి భద్రతలను నెలకొల్పేందుకు తమ సిబ్బంది నిత్యం ధర్మసాగర్ సర్కిల్ పరిధిలోని మండల ప్రజలకు అండగా ఉంటానని అన్నారు. మండల ప్రజలు సైబర్ క్రైమ్ నేరాలకు ఏటువంటి ప్రలోభాలకు లొంగకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.

విద్యాద్ఘాతంతో మహిళ మృతి



నవతెలంగాణ-కమలాపూర్

విద్యుద్ఘాతంతో మహిళ మృతిచెందిన సంఘటన మండలంలోని మర్రిపల్లి గూడెంలో చోటు చేసుకుంది. సీఐ సంజీవ్, స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం మర్రి పల్లి గూడెంకు చెందిన తోనేటి సౌందర్య (55) అనే మహిళ తన ఇంట్లో 8 క్వింటాళ్ల పత్తిని నిల్వ చేసింది. రాత్రి ఇంట్లోని పత్తి విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమవు తూ మంటలు చెలరేగుతున్న క్రమంలో మంటలను ఆర్పేవేసే ప్రయత్నంలో సౌందర్య షాక్ కు గురై పత్తిలో పడిపోయి పూర్తిగా కాలిపోయి అక్కడికక్కడే మృతిచెందింది. మృతురాలికి భర్త, ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. సంఘటన స్థలానికి సిఐ చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బాల్క సుమన్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలి





నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

బాల్క సుమన్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ లీగల్ సెల్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు తోట రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. హనుమకొండ లోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ లీగల్ సెల్ న్యాయవాదులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తోట రాజ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతోపాటు చెప్పుతో కొడతా అని చెప్పు చూపించిన బాల్క సుమన్‌ను వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి జీర్ణించుకోలేని బీఆర్ఎస్ నాయకులు సహనం కోల్పోయి ఇష్టం వచ్చినట్లుగా రాష్ట్ర ముఖ్యమంత్రి పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని అన్నారు. ఈ ఈ అహంకారణ ధోరణి తోనే ప్రవర్తించడం వల్లనే ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని ఎద్దేవ చేశారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేయకుండా నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. బాల్క సుమన్ పై కాంగ్రెస్ పార్టీ హనుమకొండ, వరంగల్ జిల్లాల లీగల్ సెల్ ఆధ్వర్యంలో సిపికి ఫిర్యాదు చేశామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ లీగల్ సెల్ అధ్యక్షుడు రావుల శ్రీనివాస్ రెడ్డి, మాజీ పిసిసి సెక్రటరీ జగన్మోహన్ రెడ్డి, సీనియర్ న్యాయవాది నల్ల మహాత్మ, లీగల్ సెల్ భూపాల్ పల్లి అధ్యక్షుడు రవీందర్, వరంగల్ లీగల్ సెల్ జనరల్ సెక్రెటరీ పోతరాజు రవీందర్, వరంగల్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆనంద్ మోహన్, మాడ సజన్ తదితరులు పాల్గొన్నారు.

బేషరతుగా క్షమాపణ చెప్పాలి

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి,రేవంత్ రెడ్డి ఉద్దేశించి టిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం సుమన్ చేసిన వ్యాఖ్యలను తక్షణమే భేషరతుగా వెనక్కి తీసుకోవాలి లేనిచో గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

ఉమ్మడి వరంగల్ జిల్లా లీగల్ సెల్ న్యాయవాదుల ఆధ్వర్యంలో అదాలత్ జంక్షన్ లో బాల్క సుమన్ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వేముల రమేష్, కందుకూరి రజినీకాంత్, సిద్ధం యుగేందర్, అరుణ్ ప్రసాద్,మహేందర్, కునూరు రంజితకుమార్, ఆనందమోహన్, తోట రాజకుమార్, పోతారాజురవి, రమేష్ నాయక్, నల్ల మహాత్మా, విజయ్ భాస్కర్ రెడ్డి, నిఖిల్, శ్రీనాథ్, వినయ్, జగన్మోహనరెడ్డి, పోషిని రవీందర్, రావుల శ్రీనివాసరెడ్డి, పిల్లి కార్తీక్, అరుణ్, సుదర్శన్, మునిగాలారవీందర్, అశోక్, అనిల్, న్యాయవాదులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ హామీలపై పోరాటం చేయాలి

నవతెలంగాణ- హనుమకొండ



భూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రజలకు చేరే విధంగా పోరాటం చేయాలని హన్మకొండ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దాస్యం వినయ భాస్కర్ ఎమ్మెల్సీ కవి గాయకుడు దేశపతి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. హన్మకొండలోని బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ విస్తత స్థాయి సమావేశంను శుక్రవారం దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసారు, ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాస్యం వినయ భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్‌ఇచ్చిన హామీలను ప్రజలకే చేరే విధంగా మనం ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకరావాలని కోరారు. అలాగే దళిత బంధు కుడా ఇచ్చేలాగా కృషి చేయాలని బిఆర్ఎస్ ప్రభుత్వం లాగా పేదల గురించే ఆలోచించే ప్రభుత్వం కాదని ఇప్పుడు ఉన్న ప్రభుత్వం కార్పొరేట్లకే పట్టంకట్టే ప్రభుత్వమని తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే

చిరు వ్యాపారులను ఇబ్బంది పెడుతుందని ఇక నుండి గుడిసెవాసుల జోలికి వెళ్లిన, చిరు వ్యాపారుల జోలికి వస్తే ఖబర్దార్ బిడ్డ ఉరికునేది లేదని హెచ్చరించారు. తప్పుడు కేసులు పెట్టి మన కార్యకర్తలను వేధించడం జరుగుతుందని ఈ పద్ధతి మంచిది కాదని అన్నారు. మనకు రాబోయే రోజులలో మంచి రోజులు వస్తాయని ఎవరు అధైర్యపడకండి అని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ప్రభుత్వం ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతోందని త్వరలో నే ప్రజలు ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పుతారన్నారు.

ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ వినయ్‌భాస్కర్ అంటే ప్రజల పట్ల వినయం, శత్రువుల పట్ల భాస్కరుడని అన్నారు. ఒకపోరాటాన్ని స్వంతం చేసుకున్న కండువా గులాబీ కండువా అని జై తెలంగాణ నినాదంతో మా శ్వాస అని ప్రకటించిన పార్టీ తెలంగాణ పార్టీ అని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ వాగ్దానాలను భంగం కలిగించే పార్టీ అని అసెంబ్లీ ముందు ఉన్న కంచె కన్నా ఎక్కువ కంచెను ఇప్పుడు ఏర్పాటు చేసారని అన్నారు.ఎన్ని సార్లు పడిన మళ్ళీ లేచి నిలబడే పార్టీ, ఉద్యమము నుండి పుట్టినపార్టీ బీఆర్ఎస్‌పార్టీ అని అన్నారు. తెలంగాణ ప్రజల గుండెచప్పుడైనా నినాదం జై తెలంగాణ..ఆ పదంను ఇప్పటి ముఖ్యమంత్రి ఒక్కసారి కూడా పాలకవద్దు అంటున్నరని తెలంగాణ భావన లేని మనిషి ముఖ్యమంత్రి అవ్వడం మన కర్మ అని అన్నారు. భారతదేశ ప్రజల పోరాట ఫలితమే స్వతంత్ర భారతావని అని అలాగే తెలంగాణ ప్రజల పోరాట ఫలితమే తెలంగాణ అనిఅన్నారు.మార్పు రావాలి కాంగ్రెస్ రావాలి అన్నారు ఇప్పుడు నెంబర్ ప్లేట్స్ మారుస్తున్నారని ప్రజలకు ఇదిఒక అదనపు ఖర్చు అని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో ప్రస్తుత ముఖ్యమంత్రి లేరని ఆయనకు తెలంగాణ ఉద్యమ చరిత్ర కూడ తెలియదని అన్నారు. మహిళలకు ఉచిత బస్‌ప్రయాణం అన్నారు. మంచిదే కానీ దానివల్ల ఆటో నడుపుకునే వాళ్ళ జీవితాలు రోడ్డు మీద పడ్డాయని వారి బాగుకోసం ఏమైనా చర్యలు తీసుకున్నారా ఇంతవరకు అని ప్రశ్నించారు.

తెలంగాణ ప్రభత్వం లోగోను మారుస్తానం టుంది నూతన ప్రభుత్వం కాని జై తెలంగాణ నినాదం తెలంగాణ ప్రజల గుండె చప్పుడు మార్చే దమ్ముందా అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కూడా చైర్మన్లు సుందర్ రాజ్ యాదవ్ ,మర్రి యాదవ రెడ్డి, సీనియర్ నాయకులు తాళ్లపల్లి జనార్ధన్ గౌడ్, కార్పొరేటర్లు, బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఐడియల్ స్కూల్లో లయన్స్ క్వెస్ట్ ప్రోగ్రాం



నవతెలంగాణ-సుబేదారి

హన్మకొండ జులైవాడ లోని ఐడియల్ స్కూల్లో శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ హన్మకొండ ఆధ్వర్యంలో 7,8 తరగతి విద్యార్థులకు లయ న్స్ క్వెస్ట్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్ర మానికి ముఖ్య అతిధిగా లయన్స్ క్లబ్ విడిజి-2 చంద్రశేఖర్‌ఆర్య హాజరై మాట్లాడుతూ లయన్స్ క్వెస్ట్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు తల్లిదండ్రులు, పెద్దవారితో ప్రవర్తిం చాల్సి విధానంపై అవగాహన కల్పించడంతో పాటు, వారి మనోవికాసా నికి క్వెస్ట్ కార్యక్రమం ఎంతోదోహదం చేస్తుందన్నారు. ముఖ్యంగా టీనేజ్ పిల్లలలో వచ్చే మార్పులు, వారు సమాజంలో ఎలా నడుచుకోవాలో లయ న్స్ క్వెస్ట్ ద్వారా తెలియజేయడం జరుగుతుందన్నారు.

ఈ సందర్భంగా విద్యార్థులు క్వెస్ట్ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ విడిజి-2 లయన్ చంద్రశేఖర్ ఆర్య, లయన్స్ క్వెస్ట్ డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ లయన్ మార్గం ప్రభాకర్, ఆర్సి లయన్ ఆరుట్ల వేణుగోపాల్, పాఠశాల ప్రిన్సి పాల్, లయన్స్ క్లబ్‌ఆఫ్ హన్మకొండ అధ్యక్షులు సయ్యద్ సర్ఫరాజుద్దీన్, స్కూల్ కరస్పాండెంట్, లయన్స్ క్లబ్ సభ్యులు సయ్యద్ ఇక్బాల్ మొహియుద్దీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ-సుబేదారి



రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు గుత్తికొండ భీష్మా కోరారు. తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 11 ఆదివారం ఉదయం 11 గంటలకు వరంగల్ ఉమ్మడి జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం హనుమకొండ భీమారం కేఎల్ఎన్ కన్వెన్షన్ హాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో 10 ఏళ్లలో గ్రాను రెవెన్యు అధికారులు, గ్రామ రెవెన్యు సహాయకులకు సర్వీస్ రెగ్యులరైజేషన్, పదోన్నతులు, ఇంక్రిమెంట్లతో పాటు అనేక ఇబ్బందులకు గురవుతూనే ఉన్నారు. అలాగే గత ప్రభుత్వ నిర్లక్ష్యం వహించి రెవెన్యూ శాఖను నిర్వీర్యం చేసిన విధానాలను తదితర అంశాలను ఈ సమ్మేళనంలో చర్చించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వంలో రెవెన్యూ ఉద్యోగుల భవిష్యత్ కొరకు ఏవిధమైన కార్యాచరణ తీసుకోవాలనే విషయమై కూలంకషంగా చర్చించడం జరుగుతుంది. ఈ ఆత్మీయ సమ్మేళనానికి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రెవెన్యూ ఉద్యోగులు, పూర్వపు వీఆర్‌ఓలు, వీఆర్‌ఏలు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఈ సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు కుమారస్వామి, జిల్లా ఉపాధ్యక్షు లు జనుప మోహన్, గంగారం మొగిలి, సంకేషి సతీష్, పాలబిందెల రాజు తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో బీజేపీ ఓడితేనే పేదలందరికీ న్యాయం

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు

నవతెలంగాణ-హసన్‌పర్తి



వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఓడితేనే పేద ప్రజలకు సంపూర్ణ న్యాయం జరుగుతుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడిరాజుల రాములు అన్నారు. హసన్‌పర్తి సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ నెల ఫిబ్రవరి 16న జరగబోయే దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ సమావేశానికి సీఐటీయూ మండల కార్యదర్శి పుల్ల అశోక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడిరాజుల రాములు పాల్గొని పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తవుతుందన్నారు. అయినా రైతు కార్మిక వర్గం ప్రజల సమస్యలను పరిష్కరించలేదని దుయ్యబట్టారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి నేటికీ ఉద్యోగాల ఊసే లేదని విమర్శించారు. గత 50 సంవత్సరాలుగా నిరుద్యోగము గరిష్ట సాయికి చేరిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వ హయాంలో ధరలు 30శాతం నుండి 50శాతం వరకు పెరిగిందన్నారు. పెట్రోల్ ఉత్పత్తుల పైన కేంద్ర ప్రభుత్వము పన్నుల వాటాను పెంచిందన్నారు. సీఐటీయూ కార్యదర్శి పుల్లా అశోక్ మాట్లాడుతూ కార్మికులు చట్టాలను పోరాడు తెచ్చుకున్న రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులను తెచ్చిందన్నారు. కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్తి పలికిందన్నారు. సమ్మె హక్కులను కాలరాస్తుందన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ వెల్ఫేర్ బోర్డు నిర్వీర్యము చేస్తుందని మండిపడ్డారు. తిరిగి 12 గంటల పని విధానం అమల్లోకి తెస్తుందన్నారు. కాంట్రాక్టు లేబర్స్ విధానాన్ని అన్ని రంగాలలో మరింత పెంచి శ్రమ దోపిడికి గురిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మంద సుందర్, కీర్తి సమ్మక్క, భిక్షపతి, కిషన్, మంజుల, హేమలత, సారయ్య, సమ్మయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

రవాణరంగ కార్మికులకు సామాజిక భద్రతచట్టం రూపొందించాలి



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఆటో డ్రైవర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలని, శుక్రవారం అంబేద్కర్ సెంటర్లోని ఆటోస్టాండ్ వద్ద కార్మికులతో ఏఐఆర్టి డబ్ల్యూ ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆల్ డ్రైవర్స్ యూనియన్ ఏఐఆర్‌టిడబ్ల్యూఎఫ్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో ప్రాంణాంతకమైన ప్రమాదానికి ఐపీసిలో సెక్షన్ 304(ఎ) ప్రకారము రెండేళ్ల వరకు జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండు ఉండేవి కానీ కొత్త చట్టంలో సెక్షన్ 106(1) (2)గా మార్చబడి బిఎస్ఎస్ సెక్షన్ 106 ప్రకారం ఐదేళ్ల వరకు జైలు శిక్ష, జరిమానను కూడా విధించబడుతుందని వైద్యుల నిర్లక్ష్యంవల్ల మనిషి చనిపోతే రెండేళ్లజైలు శిక్ష,జరిమానా అని సెక్షన్ 106(1) ప్రకారం ఎవరైనా అతివేగంగా నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల చనిపోయినా, డ్రైవర్లు పోలీసులకు లేదా మెజిస్ట్రేట్ (హిట్ అండ్ రన్) నివేదించకుండా అక్కడి నుంచి తప్పించుకుంటే 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ.7లక్షల జరిమానా విధించబడుతుందన్నారు సాధారణంగా ప్రభుత్వం కొత్త చట్టం లేదా ప్రస్తుత చట్టానికి సవరణ చేసే ముందు బిజెపి ప్రభుత్వం సంబంధిత సంస్థలతో చర్చించకుండా ఏకపక్షంగా వ్యవహరించడం అన్యాయం అని విమర్శించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం మూడు రోజుల క్రింద రహదారుల వెంట డ్రైవర్లకు విశ్రాంతి గది మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తామని ప్రకటన చేయడాన్ని సిఐటియు గా ఇన్ని రోజులు గుర్తుకురా ని డ్రైవర్లు ఇప్పుడు ఎందుకు గుర్తుకు వచ్చారు అని కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. డ్రైవర్ల పై కపట ప్రేమ వలకబోస్తుందని విమర్శించారు, ఏప్రిల్ లో జరిగే పార్లమెంటు ఎన్నికల సందర్భంగానే ఈ విడుదల చేశారే తప్ప డ్రైవర్ల పై ఎలాంటి ప్రేమ లేదు అని దుయ్యబట్టారు, డ్రైవర్లకు నష్టం చేసే హిట్ అండ్ రన్ సెక్షన్ రద్దు చేయాలని, రవాణారంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, ధరల పెరుగుదలను అరికట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఆర్టి డబ్ల్యూఎఫ్ కార్యదర్శి బొల్లారం సంపత్ జిల్లా నాయకులు పల్నాటి రమేష్, వెంకన్న, శ్రీను, రాజు, దేవ, అబు, రామూర్తి, గట్టయా ,రవిందర్,కోటి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు 217 మంది హాజరు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలకు శుక్రవారం 219 మంది విద్యార్థులకు 217 మంది హాజరైనట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి బైరు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒకేషనల్ కోర్సులకు 37 మంది విద్యార్థులకుగాను 35 మంది హాజరైనట్లు పేర్కొన్నారు. మధ్యాహ్నం పరీక్షలకు 170 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 5 గురు గైరాజరైనట్లు, 165 మంది పరీక్షలకు హాజరైనట్లు, ఒకేషనల్ విభాగంలో 29 మంది విద్యార్థులకు 28 మంది పరీక్షలు రాసినట్టు ఆయన పేర్కొన్నారు. నర్మెట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ప్రాక్టికల్స్ పరీక్షలను పరిశీలించినట్లు ఆయన తెలిపారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

3

జనగామ

శనివారం | ఫిబ్రవరి 10, 2024 | www.navatelangana.com

ఝాన్సీ రాజేందర్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ

నవతెలంగాణ-దేవరుప్పుల



హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సిరెడ్డి ఆదేశాల మేరకు మేడారం సమ్మక్క-సారలమ్మ పండుగ సందర్భంగా మండల ఆడపడుచులకు శుక్రవారం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో చీరలను అందజేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి మాట్లాడుతూ మేడారం జాతర సందర్భంగా పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మహిళామణులందరికి చీరల కానుకలను ఇస్తున్నారని, నియోజక వర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, ఎమ్మెల్యే నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల ఉప్పలయ్య,మండల యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్ కుమార్, నాయకులు చిలుకూరిచంద్ర మౌళి, పులిగిళ్ళ వెంకన్న, తోటకూరి రమేష్, ఆకుల సోమనర్సయ్య, రవి, వెంకన్న, శేఖర్, అబ్బయ్య ప్రకాష్, శ్రీకాంత్, శ్రీను, సందీప్ పాల్గొన్నారు.

పర్యవేక్షణ లేక దెబ్బతిన్న కాలువలు

- అధికారుల అవగాహన లోపంతో ఆగిన కాల్వల మరమ్మత్తులు
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-లింగాలఘనపురం



స్టేషన్‌ఘనపూర్ రిజర్వాయర్ క్రిందఉన్న కుడి మెయిన్ కెనాల్ పనులను మండలంలోని తానేదారిపల్లి, బోయినిగూడెం కాలువను స్టేషన్‌ఘనపూర్‌ఎమ్మెల్యే కడియం శ్రీహరి శుక్రవారం నవాబుపేట రిజర్వాయర్ సందర్శించి దిగువభూములకు నీరు సరఫరా అయ్యే మార్గాల గురించి ఆరాతీశారు. లింగాలఘనపూర్ మండలంలోని గ్రామాలకు నీటి సౌకర్యం కల్పించడానికి చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు. కాల్వల మీదుగా తానే స్వయంగా పర్యటించి కాల్వల ప్రక్కన ఉన్న చెట్లను పొదలను తొలగించాలన్నారు. చాలాచోట్ల సిమెంట్ లైన్ కూలిందన్నారు. పనులు నత్తనడకన సాగడంపై సిబ్బందిని ఎమ్మెల్యే మందలించారు. బోయినిగూడెం తూముకు షట్టర్లు లేకపోవడంతో నీరు వృధా అవుతూ మిగతా గ్రామాలకు సాగు నీటికి ఇబ్బంది కలగడం పై కాంట్రాక్టర్లను, అధికారులు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. షట్టర్ల అమర్చడంపై కాల్వల మరమ్మత్తులకు ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు స్థానిక జెడ్పీటీసీ గుడివంశీధర్ రెడ్డి, ఎంపిపి జయశ్రీఉపేందర్ రెడ్డి, ఎంపీపీలు, స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, నీటి శాఖ అధికారులు ధనంజయ్య, తదితరులు పాల్గొన్నారు.



విద్యపై దృష్టి పెట్టి విజయాలు సాధించాలి

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

విద్యార్థినీ, విద్యార్థులందరూ విద్యపై దృష్టి పెట్టినప్పుడే విజయం సాధిస్తారని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గల కార్మెల్ కాన్వెంట్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ లిజ్ బెత్ అధ్యక్షతన జరిగిన 2023-24 విద్యా సంవత్సరం చిల్డ్రన్స్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలను నిర్వహించారు.ఫాదర్ రాజారెడ్డి, ఫాదర్ ప్రశాంత్‌తో కలిసి ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ఎల్కేజీ, యూకేజీ పూర్తి చేసిన విద్యార్థులు గ్రాడ్యుయేషన్ డే జరుపుకోవడం అభినందనీయమన్నారు. కష్టం తెలియని జీవితం విద్యార్థులదని, చదువుపై దృష్టి పెట్టినప్పుడే గొప్ప, గొప్ప విజయాలు సాధించవచ్చన్నారు. లక్ష్య సాధన కోసం విద్యలో రాణిస్తే పాలకుర్తి ఎమ్మెల్యే లాగా మరో యశస్విని రెడ్డిలు అవుతారని ఆకాంక్షించారు. పాఠశాల యాజమాన్యంతో పాటు విద్యార్థిని, విద్యార్థులు ఝాన్సీ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించిన ఝాన్సీ రెడ్డి చిన్నారులను అభినందించారు. చిన్నారులకు గ్రాడ్యుయేషన్ పట్టాలను అందజేశారు.ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండలాధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్‌లతో పాటు ఫాదర్ జోసెఫ్, సౌమ్య, బ్లేస్సి, మెర్లీట్, కీర్తన, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

నిజమైన కార్యకర్తలకే నామినేటెడ్ పదవులు ఇవ్వాలి : మాజీ సర్పంచ్ సోమన్న

నవతెలంగాణ-పాలకుర్తి

40 సంవత్సరాలుగా కాంగ్రెస్ కోసం కష్టపడిన కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని ఈరవెన్ను మాజీ సర్పంచ్ కొమురోజు సోమన్న సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం సర్వం కోల్పోయి కాంగ్రెస్‌ని నమ్ముకుని ఉన్నామని తెలిపారు.నామినేటెడ్ పదవులు కాంగ్రెస్ కార్యకర్తలకు ఇచ్చే విధంగా పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిలు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేయాలని కోరారు.

బచ్చన్నపేట : కాంగ్రెస్‌లో గత 20 సంవత్సరాల నుండి కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పించాలని మండల కాంగ్రెస్ నాయకులు గంగరబోయిన మహేందర్ అన్నారు.శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ పార్టీ ఉనికి కోసం పాటుపడే నిజమైన కార్యకర్తలను గుర్తించి రాబోయే రోజుల్లో నామినేట్ పదవులను ఇవ్వాలని కోరుతూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, నియోజకవర్గం ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి, సీఎంరేవంత్ రెడ్డి అన్ని ఆలోచించి గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కోసం కష్టపడి అధిక మెజారీ తీసుకోచ్చిన మండలాలను, గ్రామాలను గుర్తించి వారికి గౌరవమైన పదవులలో స్థానం కల్పించాలని కోరారు.

24 నుండి టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ పరీక్షలు : డీఈఓ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సుకు సంబంధించిన పరీక్షలు ఫిబ్రవరి 24న ప్రారంభమై 27 వరకు జరుగుతాయని జిల్లా విద్యాశాఖ అధికారి కే.రాము శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డ్రాయింగ్, టైలరింగ్, ఎంబ్రాయిడరీ లోయర్-హైయర్ విభాగాల్లో ఈ పరీక్షలు ఉంటాయని, త్వరలో హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకునే తేదీలు పరీక్షల బోర్డు తెలియజేస్తుందని పేర్కొన్నారు.

క్రీడారంగంలో చెన్నూరుకు ప్రత్యేక గుర్తింపు

- జాతీయ స్థాయి రగ్బీ పోటీలకు స్వైలిక

నవతెలంగాణ-పాలకుర్తి

క్రీడారంగంలో చెన్నూరుకు ప్రత్యేక గుర్తింపు దక్కింది. రాష్ట్రస్థాయి రగ్బీ క్రీడల్లో ప్రతిభను కనబరిచిన చెన్నూరు గ్రామానికి చెందిన క్రీడాకారిణి జాతీయ స్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైంది.మండలంలోని చెన్నూరు గ్రామానికి చెందిన బాలబోయిన స్వైలిక ఈనెల 3,4 తేదీల్లో యాదాద్రి భువనగిరి జిల్లాలో జరిగిన అండర్ 14 రగ్బీ ఛాంపియన్షిప్ 6వ రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగే జాతీయస్థాయి రెడ్డి పోటీలకు స్వైలిక ఎంపిక కావడం పట్ల రెడ్డి జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు దొంతమల్ల గణేష్ స్వైలికను అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ జాతీయస్థాయి రగ్బీ క్రీడల్లో స్వైలిక ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్ స్వైలికకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియ జత్యుత, గ్రామ ఎంపీటీసీ పుస్కూరి కళింగరావు, మాజీ సర్పంచ్ పుస్కూరి పార్వతి రాజేశ్వర్ రావు, పాఠశాల మాజీ చైర్మన్ మహమ్మద్ అబ్బాస్, రగ్బీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మొగులగాని నరేష్, గ్రామ యువకులు బాలబోయిన నరేష్, జోడు సంతోష్, బండారి ప్రశాంత్, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కూటికంటి శ్రీనివాస్, కోచ్‌లు బాలబోయిన సందీప్, శరత్, రావుల కుమారస్వామిలు పాల్గొని అభినందించారు.



రైతులకు వెంటనే నష్ట పరిహారం చెల్లించాలి

- సీపీఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట రైతుల ధర్నా

నవతెలంగాణ-జనగామ



గత మార్చి ఏప్రిల్ నెలలో జనగామ మండలంలో కూర్చున్న వడగండ్ల వర్షంతో నష్టపోయిన రైతులకు వెంటనే అష్టపరిహార ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కలెక్టరేట్ ఎదుట వడగళ్ల వానతో పంటలు నష్టపోయిన రైతులు ధర్నా నిర్వహించారు. అనంతరం రైతులు కలెక్టర్ శివలింగయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మోకు కనకా రెడ్డి, వడ్లకొండ గ్రామ రైతులు మాట్లాడుతూ రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు తెచ్చి వరి పంటలు వేయగా గత మార్చి ఏప్రిల్ నెలలో కురిచిన పడగండ్ల వర్షం వలన వరి పంటతో పాటు పండ్లు, కూరగాయ తోటలు దెబ్బతిన్నాఅని ఆవేదన వ్యక్తం చేశారు. దెబ్బతిన్నటువంటి రైతుల పంటలను ప్రభుత్వాధికారులు సర్వే నిర్వహించి ప్రభుత్వానికి నివేదిక అందించారన్నారు. గత ప్రభుత్వం ఎకరానికి రూ. 10000 రూపాయలు ఇస్తామని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారన్నారు. కానీ నేటికీ అతిగతి లేదన్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారులు రైతుల ఇబ్బందులను గుర్తించి వెంటనే నష్టపోయిన రైతులందరికీ వారి ఖాతాలో డబ్బులు జమ చేసి ఆదుకోవాలని, రెండు లక్షల రూపాయలు రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం పట్టణ కార్యదర్శి మంగ బీరయ్య, గ్రామ రైతులు రామ్మోహన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రామచక్కం సత్తయ్య జగన్ సిద్దయ్య, దండవీయం రాములు, ఎండి యూసుఫ్ పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో పాలకుర్తి సత్తా చూపించాలి

- కష్టపడే కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా
- అవినీతికి పాల్పడితే సహించేది లేదు
- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తలందరూ సమన్వయంతో అహర్నిశలు కృషి చేసి పాలకుర్తి సత్తా చూపించాలని కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. శుక్రవారం మండల కేంద్ర పార్టీ కార్యాలయంలో మండలాధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలందరి కష్టం ఫలితమే పాలకుర్తిలో యశస్విని రెడ్డి విజయం సాధించిందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుర్తి మండలం 7 వేల మెజార్టీ ఇచ్చిందని, పార్లమెంటు ఎన్నికల్లో 20వేల మెజారిటకి తీసుకువెళ్లాలని సూచించారు. పాలకుర్తి నియోజకవర్గం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిందని, పాలకుర్తిలో విజయం ప్రజా విజయమన్నారు. అసెంబ్లీ ఎన్నికల తరహాలో పార్లమెంటు ఎన్నికల కోసం కార్యకర్తలు శక్తి వంచన లేకుండా అహర్నిశలు కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు. పాలకుర్తి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, అభివృద్ధిలో రాష్ట్రానికే పాలకుర్తి నియోజకవర్గం ఆదర్శంగా ఉండే విధంగా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో లబ్ధిదారుల నుండి ఎవరైనా వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవని, ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సత్యనారాయణ, సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి, మండల ఇన్చార్జి హనుమాండ్ల తిరుపతి రెడ్డి, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు, జిల్లా ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, మాజీ ఎంపీపీలు శ్రీనివాస్, యాకసోమయ్య, ఆలయ మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, పిసిసి మాజీ కార్యదర్శి గంగు కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, అనుబంధ సంఘాల అధ్యక్షులు గాదెపాక భాస్కర్, లావుడియా భాస్కర్ నాయక్, బైకానీ ఐలేష్, హరీష్, బండిపెల్లి మనమ్మ, బొమ్మగాని భాస్కర్ గౌడ్, నలమాస రమేష్ గౌడ్, అడ్డూరి రవీందర్ రావు, ఏలూరి యాకన్న, కసిరబోయిన కృష్ణమూర్తి, బొందుగుల కొండయ్య,నీరటి చంద్రయ్య, చిలువేరు బాలరాజ్, మాచర్ల పుల్లయ్య, పోగు శ్రీనివాస్, కామారపు సునీల్ పాల్గొన్నారు.

జన విజ్ఞాన వేదిక పనితీరు అభినందనీయం

- చెకుముకి రాష్ట్ర స్థాయి పోటీలు ప్రారంభం
- జాతీయ పోషకాహార సంస్థ డైరెక్టర్ శశికిరణ్

నవతెలంగాణ-జనగామ



శాస్త్రీయ విజ్ఞాన ప్రచారం, మూఢ విశ్వాసాల నిర్మూలన కొరకు జేవీవీ నిరంతరం కృషి చేస్తుందని జాతీయ పోషకాహార సంస్థ డైరెక్టర్ శశికిరణ్ అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో 3 రోజులపాటు నిర్వహించనున్న చెకుముకి సైన్స్ రాష్ట్ర స్థాయి పోటీల అత్యంత ఉత్సవభరితంగా ప్రారంభమయ్యాయి. ఈ సైన్సు ఉత్సవాలను శుక్రవారం శశికిరణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జేవీవీ రాష్ట్ర అధ్యక్షులు కోయా వెంకటేశ్వర రావు అధ్యక్షతన నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎన్ఐఎన్ (నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్) డైరెక్టర్ శశికిరణ్, జనగామ డిసిపి సీతారాం, ప్రొఫెసర్ రామచంద్రయ్య, ప్రొఫెసర్ లక్ష్మారెడ్డి, ప్రొఫెసర్ బి.వి.రెడ్డి, జిల్లా విద్యాధికారి రాము, కళ్యాణ్ బిక్షపతిలు పాల్గొన్నారు. ఎన్ఐఎన్ డైరెక్టర్ శశి కిరణ్ మాట్లాడుతూ శాస్త్రీయ విజ్ఞానం అభివృద్ధి ద్వారా మాత్రమే జాతి భవిష్యత్తు ఆధారపడుతుందన్నారు. విద్యార్థులు ఒక లక్ష్యం ఏర్పర్చుకోవాలని నేర్చుకున్న విషయాలను నిత్యజీవితంలో అనుసరించాలని సూచించారు. అంతకుముందు మేజిషన్ చంద్రయ్య ఇసుకలో నీళ్ల పోయడం ద్వారా విజ్ఞాన జ్యోతిని వెలిగించి అందరిని ఆశ్చర్యంలో ముంచారు. డీసీపీ సీతారాం మాట్లాడుతూ జేవీవీ సమాజంలో మూఢవిశ్వాసాల నిర్మూలన కొరకు విశేష కృషిచేస్తుందన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలు జనగామలో నిర్వహించడం ఆనందకరమన్నారు. కల్నల్ మాచెర్ల భిక్షపతి మాట్లాడుతూ సైన్యం లోకూడా సైన్స్ వినియోగం ద్వారా చాలా దేశాలు ముందు దశలో ఉన్నాయని, పిల్లలు సైన్స్ ద్వారా మాత్రమే అభివృద్ధి సాధిస్తారని తెలిపారు. డీఈవో రాము మాట్లాడుతూ పిల్లలలో సైన్స్ పట్ల ఆశక్తిని పెంచడానికి ఈ పోటీలు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో జేవీవీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్, జిల్లా జెవివి అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు మర్రెడ్డి, రవీందర్, జిల్లా సైన్స్ ఆఫీసర్ రఘునందన్, శ్రీనివాస రావు, రాజా, చంద్రశేఖర్ రావు, బాల్ రాజు, లక్ష్మణ్, శ్రీనివాస చారి పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి : ఎంపీపీ

నవతెలంగాణ-పాలకుర్తి



ప్రభుత్వ గురుకులాల్లో చదివే విద్యార్థినిలకు నాణ్యమైన భోజనం అందించినప్పుడే ప్రభుత్వ లక్ష్యానికి సార్థకత ఉంటుందని, నాణ్యమైన భోజనం అందించేందుకు కృషి చేయాలని ఎంపీపీ నల్ల నాగిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలను జెడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావుతో కలిసి సందర్శించి భోజనాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఎంపీపీ నాగిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థినిలకు నాణ్యమైన భోజనం అందించకపోవడంపట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.నాణ్యమైన విద్యతోపాటు నాణ్యమైనభోజనం అందుతుందని గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులు గురుకుల పాఠశాలలకు వస్తారని తెలిపారు. ఎన్నో ఆశలతో గురుకులాలకువచ్చే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకపోవడం బాధాకరమన్నారు. విద్యలో విద్యార్థులు మెరుగుగా ఉన్నారని, నాణ్యమైన భోజనం అందించడంలోనే నిర్లక్ష్యం వహిస్తున్నారని, విద్యార్థినీలకు అందించే గుడ్ల సైజు చిన్నగా ఉందని, కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు అందించే భోజనం పట్ల ఉన్నతాధికారులకు సమాచారం ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి భైరపాక నవీన తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యే పారిశుద్ధ్య వారోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలి : కలెక్టర్

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శివలింగయ్య సూచించారు. శుక్రవారం ఆయన డివిజన్ కేంద్రంతో పాటుగా, చిల్పూర్ మండలంలో పర్యటించారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ఆన్లైన్‌లో నమోదు చేయాలన్నారు. అర్జీదారుల నుంచి సరైన సమాచారాన్ని నమోదు చేయాలన్నారు. ఒకవేళ సమాచారం తప్పైనట్టైతే మొబైల్ నంబర్ ద్వారా అర్జీదారులతో మాట్లాడి సరైన సమాచారం తీసుకొని తీసుకోవాలన్నారు. నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రామ్మూర్తి, మండల ప్రత్యేక అధికారి కొర్నెలీయాస్, చిల్పూర్ తహశీల్దార్ సరస్వతి, ఎంపీవో మధుసూదన్, ఈఓ సత్యనారాయణ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సెలవు దినంగా ప్రకటించాలని, అధిక నిధులు కేటాయించి, జయంతి ఉత్సవాలు అధికారికంగా నిర్వహించాలని భారత రాష్ట్ర సమితి అనుబంధ విద్యార్థి విభాగం బిఆర్ఎస్వీ నియోజకవర్గ ఇంచార్జి, గిరిజన ఐక్య వేదిక లైవ్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ లకావత్ చిరంజీవి నాయక్ కోరారు. బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహరాజ్ 285వ జయంతిని దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 15న సెలవు దినంగా ప్రకటించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని శుక్రవారం స్టేషన్‌ఘనపూర్ ఆర్డీవోకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చిరంజీవి నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రాలతో పాటు మండలాల్లో, గిరిజన తండాలలో గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు, నృత్యాలతో పురుషులు దాండియా ఆటలు ఆడుతూ ఉత్సాహంగా జయంతి వేడుకలను, గిరిజనులందరూ ఒకచోట చేరి పెద్ద ఎత్తున భోగ్ బండార్ పూజలు నిర్వహించాలని, బంజారాల జీవితాల్లో సుఖసంతోషాలు నింపేందుకు కృషి చేశారని, ఆయనను గిరిజనులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భూక్యా శ్రీనివాస్, భూక్యా రవీందర్, మాలోతు రోహిత్, ఇస్లావత్ వినోద్ నాయక్, భూక్యా వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శివునిపల్లిలో గావ్ ఛలో... బస్తీ ఛలో...

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండల కేంద్రంలోని శివునిపల్లి గ్రామంలో బీజేపీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గావ్ ఛలో, బస్తి ఛలో కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన గ్రామ ప్రవాసి, భారతీయ జనతా యువ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి పూద్రు నవీన్ రెడ్డి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆర్టికల్ 370 రద్దు చేయడం, త్రిపుల్ తలాఖ్, చంద్రయాన్-2, ఆదిత్య యల్-1, మంగళయాన్, గగన్‌యాన్ లాంటి అంతరిక్ష అద్భుతాలను, నారి శక్తి మనులకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని చరిత్ర సృష్టించారన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి మేనిఫెస్టోలో ఏ అంశాలు పొందుపరచాలో ప్రజాభిప్రాయం సేకరిస్తున్నా మని, అధిక ఎంపి సీట్లు గెలిచి, మూడో సారి ప్రధానిగా నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో బీజేపీ ప్రభుత్వ ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు బూర్ల చిరంజీవి, కుంభం సతీష్, తాజా మాజీ సర్పంచ్ మండల అధికార ప్రతినిధి బూర్ల విష్ణు, కార్యకర్తలు పాల్గొన్నారు.





మేడారం జాతరకు ఆన్‌లైన్‌లో బంగారం సమర్పించిన సీఎం రేవంతర్ రెడ్డి

నవతెలంగాణ-ములుగు

అసెంబ్లీ హాల్ నుంచి మేడారం సమ్మక్క-సారక్కలకు నిలువెత్తు బంగారం సమర్పించే కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎంకుటుంబసభ్యుల నిలువెత్తుబంగారం ఆన్‌లైన్ ద్వారా సమర్పించారు.



సీసీటీవీ నిఘా నేత్రంలో మేడారం

- 500 సీసీటీవీ కెమెరాల ఏర్పాటు - ప్రత్యేక నిఘా
- మల్టీ జోన్ ఐజీ తరుణ్ జోషి

నవతెలంగాణ-ములుగు

సీసీటీవీ నిఘా నేత్రంలో మేడారం జాతరలో నేరాలను కట్టడి చేసే లక్ష్యంతో 500 సీసీటీవీ కెమెరాల ఏర్పాటు చేస్తున్నట్లు మల్టీ జోన్ ఐజి తరుణ్ జోషి తెలిపారు. మేడారంలోని హరిత కాకతీయలో నోడల్ అధికారులతో శుక్రవారం జరిగిన సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్టీజోన్ ఐజి తరుణ్ జోషి జాతర ఏర్పాట్లపై నోడల్ అధికారులతో గత జాతరలో ఎదురైన సవాళ్లు వాటి పరిష్కారాల దిశగా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐజి మాట్లాడుతూ డ్యూటీ పాయింట్లలో పాటించవలసిన జాగ్రత్తలు వివరిస్తూ భక్తులతో ఓపికగా వ్యవహరించాలని సూచించారు. మేడారం జాతరలో ట్రాఫిక్ నిర్వహణ ఛాలెంజింగ్‌గా ఉంటుందని ఈసారి జాతరకు కోటియాభై లక్షల మందికి పైగా హాజరయ్యే అవకాశం ఉన్నందున సుమారుగా 5 లక్షల వాహనాలు వచ్చే అవకాశం ఉందని దానికి అనుగుణంగా పార్కింగ్ స్థలాలను పెంచుకోవడం జరిగిందని క్రమ పద్ధతిలో వాహనాలను పార్కింగ్ స్థలాలకు మళ్ళించగలిగితే పార్కింగ్ స్థలాలను పూర్తి సామర్థ్యం నింపుకోగలిగితే ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా విజయవంతంగా నిర్వహించగలుగుతామని తెలిపారు. 100కు పైగా ద్విచక్ర వాహనాలతో ట్రాఫిక్ క్లియరెన్స్‌లో భాగంగా పెట్టడం జరిగిందని అనుకోని విధంగా ఎక్కడైనా యాక్సిడెంట్ ఏర్పడితే అంబులెన్స్ లేదా పోలీసు వాహనాలలో వారిని వెంటనే ఆస్పత్రికి తరలించాలని లేనియెడల రోడ్డుపై ట్రాఫిక్ రద్దీకి అవకాశం ఉంటుందని,ట్రాఫిక్, పార్కింగ్ స్థలాలు మరియు గద్దెల వద్ద పుషింగ్ పార్టీల పాత్ర కీలకంగా ఉంటుందని క్యూ లైన్ వద్ద భక్తులు ఎక్కువ సేపు వేచి ఉండకుండా త్వరగా కదిలేలా పుషింగ్ పార్టీలను నియమించామని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు ఎదురుకాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు.నూతనంగా నిర్మించబడిన కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్ సెంటర్ నుండి పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. జిల్లా ఎస్పి డాక్టర్ శబరిష్ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం అమలులో ఉన్నందున పెద్ద మొత్తంలో మహిళలు హాజరయ్యే అవకాశం ఉన్నందున మహిళల వద్ద ఉన్న విలువైన వస్తువులు చోరీ అయ్యే అవకాశం ఉన్నందున 500 మందిని సిసిఎస్, స్పెషల్ బ్రాంచ్ నుండి కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పి వికారాబాద్ కోటిరెడ్డి, ఎస్పి భూపాలపల్లి కిరణ్ ఖారే, ఓఎస్డి ములుగు అశోక్ కుమార్, ఏఎస్పి ఏటూరునాగారం సంకీర్త్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



జాతర పనులను యుద్ధ ప్రతపాదికన పూర్తి చేయాలి : సీపీఎం

నవతెలంగాణ-వాజేడు

మేడారం జాతర పనులలో తీవ్రమైన జాప్యం జరుగుతుందని, జాతరలో యుద్ధ ప్రాతిపదికన పారిశుధ్యం, రోడ్లు, మంచినీటి సరఫరా పనులను పూర్తి చేయాలని సీపీఎం ములుగు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.శుక్రవారం వాజేడు మండలంలో సీపీఎం జిల్లా కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ హాజరై మాట్లాడుతూ మేడారం జాతరలో జరుగుతున్న పనులన్నీ ఆలస్యంగా ఆఖరి నిమిషంలో ప్రారంభం కావడంతో త్వరగా పనులు పూర్తి చేయాలనే పేరుతో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలకు తిలోదకాలుపట్టిస్తు, పనులను తూతూ మంత్రంగా చేయడంతో వందలకోట్ల రూపాయలను కాంట్రాక్టర్లు, అధికారులు మింగేస్తున్నారని, మేడారం జాతర సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల్లో యాసంగి పంటకు అంతరాయం కలగడం కారణంగా, అనేక మంది పేద రైతుల పంటలు నష్టపోతున్నారు. కావున రైతులందరికీ నష్ట పరిహారం కల్పించాలని, జాతరకు భక్తులు రావడానికి వరంగల్ నుండి ఏటూరునాగారం వరకు ఉన్న ప్రధాన రహదారులు ధ్వంసం అవ్వడంతో జాతరకు వచ్చు భక్తులకు అనేక ఆటంకాలు ఎదురవుతున్నాయన్నారు. సంవత్సరం క్రితంములుగు జిల్లాలో జాకారం నుండి ఆత్మకూరు వరకు మొదలైన రోడ్డు పనులు నేటికీ పూర్తి కాకపోవడం వలన జాతరకు వచ్చు భక్తుల ప్రయాణం అసౌకర్యం కలుగుతుందన్నారు. తక్షణమే అధికార యంత్రాంగం చొరవ చేసుకోని మేడారం జాతర పనులు నాణ్యత ప్రమాణలతో పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, బిరెడ్డి సాంబశివ, రత్న రాజేందర్, ఎండి దావుడ్, వంక రాములు, కొప్పుల రఘుపతి, చిట్టిబాబు, ఆగిరెడ్డి, దుర్గి చిరంజీవి, రాజేష్ పాల్గొన్నారు.

ప్రజా పోరాటాలకు సిద్ధం కండి : బడే నాగజ్యోతి

నవతెలంగాణ-మంగపేట



ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల పై పోరాడేందుకు ప్రజలు సిద్ధం కావాలని జెడ్పి చైర్మన్ బడే నాగజ్యోతి పిలుపు నిచ్చారు. శుక్రవారం మండలంలోని రమణక్కపేట గ్రామంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కుడుములు లక్ష్మీనారాయణ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన బడే నాగాజ్యోతి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ జెండా ఎగిరే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం రాజుపేట నాగులమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి రాజుపేట గ్రామానికి చెందిన మద్దెల సమ్మక్క రాసిన నాగులమ్మ పాటల సీడీని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కొమరం ధనలక్ష్మి, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి,మాధరి రామన్న, కొమురం రామ్మూర్తి ,కర్రీ శ్యం బాబు, యేడు కొండల రావు,ప్రవీణ్,తుక్కాని శ్రీను,చేదల వాడ సాంబశివ రావు,పందా శ్రీను, సోయం ఈశ్వర,కొమురం పుల్లారావు, కర్రీ శ్రీను, మెలికంట శేంకర్, రూప భద్రయ్య, చల్ల గురుగుల తిరుపతి,బీసు సాంబయ్య, సునీత మనికంటి, రాహే సాయాబ్, నాగ వెంకట కృష్ణ తదతరులు పాల్గొన్నారు.

అసంక్రమిత వ్యాధుల ఆన్‌లైన్ నమోదు తప్పనిసరి

- డీఎంహెచ్‌వో డాక్టర్ ఎ.అంబరీష్



నవతెలంగాణ-మహబూబాబాద్

అసంక్రమిత వ్యాధుల ఆన్‌లైన్ నమోదును తప్పనిసరిగా చేపట్టాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎ.అంబరీష్ పేర్కొన్నారు. శుక్రవారం ఐడిఓసిలోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో వైద్యాధికారి డాక్టర్ అంబరీష్, ఎన్‌సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ఎ.నాగేశ్వరావు ఆధ్వర్యంలో అసంక్రమిత వ్యాధులకు సంబంధించి ఆన్లైన్ పోర్టల్లో 30 సంవత్సరాలు పైబడిన వారందరి బిపి, షుగర్, హైపర్ టెన్షన్ వ్యాధులను ఆన్లైన్లో ఏ విధంగా నమోదు చేయాలో జిల్లాలో ఏఎన్ఎం, ఎంహెచ్‌పీలకు డాక్టర్ సురేష్ డబ్ల్యూహెచ్వో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఏ.నాగేశ్వరరావు, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్, డిప్యూటీ డెమో కె.ప్రసాద్,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ క్రిష్ణార్జునరావు, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డబోయిన శ్రీనివాస్, హెల్త్ ఎడ్యుకేటర్ కెవి.రాజు, పురుషోత్తం, గీత, డిపిఓ రుక్మొద్దిన్, రమేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమ్మె నోటిస్ అందజేత



నవతెలంగాణ-గార్ల

సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమస్యలను కరించాలని ఈ నెల 16న దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, సివిల్ సప్లై హమాలీ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి వీరస్వామి పిలుపునిచ్చారు. ఈ మేరకు అధికారులకు ముందస్తు నోటీసు సిఐటియుఆధ్వర్యంలో శుక్రవారం సంబంధిత ఆర్ఐ బుద్యానాయక్‌కు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్ సప్లై హమాలీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఈఎస్ఐ, భీమా సౌకర్యాలను కల్పించాలని తదితర డిమాండ్‌లతో జరగనున్న సమ్మెలో హమాలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో వి.ఇస్తారి, సర్వయ్య, సునీల్, రమేష్, లక్ష్మీ తదితరులు ఉన్నారు.

ఉత్తమ ఫలితాలకు పక్కా ప్రణాళిక : కలెక్టర్ అద్వైత్ కుమార్

నవతెలంగాణ-మహబూబాబాద్

పదవ తరగతి ఉత్తమ ఫలితాలు సాధనకు అధికారులు పక్కా ప్రణాళిక చేపట్టాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయంలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పోతో కలిసి పదవ తరగతి పరీక్షా ఫలితాలపై విద్య, సంక్షేమ శాఖ అధికారులతోనూ జిల్లా ప్రత్యేక అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. జిల్లాలో 204 స్కూల్స్ నుండి 4224 బాలురు 3967 బాలికలు మొత్తంగా 8191 మంది పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్నట్లు విద్యాశాఖ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో సాధించిన ఫలితాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుత సంవత్సరంలో పదవ తరగతి పరీక్షా ఫలితాలు మెరుగయ్యే విధంగా పక్కా ప్రణాళికతో ముందుకు పోవాలన్నారు.అందుకు కావలసిన ప్రణాళికను పక్కాగా రూపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు.విద్యార్థుల మానసిక పరిపక్వతను దృష్టిలో పెట్టుకొని పరీక్షల పట్ల నెలకొనే భయాందోళనలను తొలగింప చేసేందుకు వైద్యులు, సైకాలజిస్ట్ ఉపాధ్యాయులు సహకరించాలన్నారు. పరీక్షలపట్ల విద్యార్థులకు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి ఆత్మస్థైర్యంతో అత్యుత్తమ ఫలితాలు సాధించే విధంగా ప్రోత్సహించాలన్నారు. అవసరమైన చోట సబ్జెక్టు టీచర్లను ఏర్పాటు చేయాలని విద్యాబోధనలో ఎటువంటి ఇబ్బందులు ఏర్పడకూడదన్నారు. పరీక్షలకు సన్నద్ధమవుతున్న సమయంలో విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు చేయాలన్నారు. సాంకేతిపరంగా యూట్యూబ్లో విద్యకు సంబంధించిన వీడియోలు లభ్యమవుతాయని వాటిని విద్యార్థులకు చూపిస్తూ ఉత్తమ ఫలితాలు సాధించిన వారి గాథలు వినిపిస్తూ విద్యపై ఇష్టత పెంచుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు.రోజువారీగా ఫీడ్ బ్యాక్ ఇవ్వాలని



ఇబ్బందులను సరి చేసుకుంటూ ప్రగతి సాధించాలన్నారు.అవసరమైతే విద్యార్థులతో ఒకరోజు గడపాలని తద్వారా విద్యార్థుల అభిప్రాయాలు తెలుస్తాయన్నారు. తద్వారా విద్యార్థులపై ఉండే ఒత్తిడి తగ్గుతుందని ప్రశాంతత పొంది ఉత్సాహంగా విద్యపై మక్కువ పెంచుకొని ఉత్తమ ఫలితాలు సాధిస్తారన్నారు.విద్యార్థులలో పౌష్టికాహార లోపాలను కనుగొని సరి చేస్తూ ఆరోగ్య వంతులుగా తీర్చిదిద్దాలన్నారు. అనంతరం ప్రత్యేక అధికారుల సలహాలు సూచనలు అడిగి తెలుసుకుంటూ విద్యార్థులకు అవసరమైనవి పాటించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో రమాదేవి, డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, విద్యాశాఖ అధికారి రామారావు, అధికారులు, స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

వంద శాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలి : డీఈవో

పెద్దవంగర : పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధనకు ఉపాధ్యాయులు, విద్యార్థులు సమిష్టిగా కృషి చేయాలని మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి రామారావు అన్నారు. శుక్రవారం మండలంలోని చిట్యాల జెడ్పీ ఉన్నత పాఠశాలను పెద్దవంగర, తొర్రూరు నోడల్ హెచ్ఎంలు బుధారపు శ్రీనివాస్, మహంకాళి బుచ్చయ్యలతో కలిసి సందర్శించారు. పాఠశాల రికార్డులను పరిశీలించి, విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు గత సంవత్సరం కంటే అత్యుత్తమ ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో ప్రధానోపాధ్యాయులు పని చేయాలన్నారు. విద్యార్థులు 10వ తరగతిలో పాసైతేనే జీవితంలో మెరుగైన స్థితిలో ముందుకు సాగుతారని తెలిపారు. గతంలో కంటే ప్రభుత్వ పాఠశాలల్లో వనరులు మెరుగు పడ్డాయని, విద్యార్థులు ఎంత వెనకబడి ఉన్నా మెరుగైన శిక్షణ ఇస్తే ఉత్తమ ఫలితాలు సాధించగలుగుతారన్నారు. వందశాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలని, ప్రతీ విద్యార్థి పాస్ అయ్యేలా ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించిన విద్యార్థులు ఫెయిలైతే అది ఉపాధ్యాయుల నిర్లక్ష్యమే కారణం అన్నారు. విద్యార్థులు అత్యధిక శాతం మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టుల్లోనే వెనుకబడి ఉన్నారని, అలాంటి వారిపై ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటే ఫలితం ఉంటుందని సూచించారు. ఉత్తమ ఫలితాల కోసం ఎక్కువగా స్లిప్ టెస్టులు, మాక్ టెస్టులు నిర్వహించి వాటిపై రివిజన్ చేస్తే విద్యార్థులకు ఫైనల్ పరీక్షల భయం పోతుందన్నారు. రివిజన్ చేస్తే విద్యార్థులు మరిచిపోరని తెలిపారు. ప్రాక్టీస్ ఎక్కువగా చేయించేలా ప్రోత్సహించాలన్నారు. ఉపాధ్యాయులు ప్రతి రోజూ వేక్ అప్ కాల్ చేయాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు ఏర్పాటు చేసి పిల్లల వెనుకబాటుపై చర్చించి వారికి తగు సూచనలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, కోటేశ్వర్, సురేందర్, శివకుమార్, ప్రభాకర్, ఆంజనేయులు, యుగేందర్, గీతా, అరుణ, కరుణ, సీఆర్పీలు వేముల సంతోష్, రంగన్న పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవాలి

- అమ్మాపురం ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ తరగతులు ప్రారంభం



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవాలని జిల్లా విద్యాధికారి రామారావు అన్నారు. శుక్రవారం మండలంలోని అమ్మపురం ప్రాథమిక పాఠశాలలో కాటన్ కనెక్ట్ వారి మైరాల్డ్ సంస్థ వారి ఆధ్వర్యంలో డిజిటల్ తరగతుల బోధన కోసం సుమారు ఆరు లక్షల విలువైన ఎల్ఈడి ప్యానల్స్‌ను డీఈవో అందజేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన డీఈవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవాలని జిల్లాలోని అన్ని ప్రాథమిక పాఠశాలలో ఎక్కువమంది విద్యార్థులు ఉన్న అమ్మాపురం పాఠశాలను ఎంపిక చేసుకుని డిజిటల్ తరగతుల బోధనకై ఐఎఫ్పి ప్యానల్స్ రెండు అందజేసిన కాటన్ కనెక్ట్ సంస్థ, మైరాడా సంస్థ ప్రతినిధులందరికీ పాఠశాల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. అమ్మపురం ప్రాథమిక పాఠశాలలో డిజిటల్ తరగతుల బోధన ప్రారంభించుకోవడం సంతోషకరమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటన్ కనెక్ట్ సంస్థ తెలంగాణ ఇన్చార్జ్ చింతయ్య, మైరాడా సంస్థ మహబూబాబాద్ జిల్లా కోఆర్డినేటర్ కే.శ్రీనివాసరావు, తొర్రూరు మండల నోడల్ ఆఫీసర్ మహంకాళి బుచ్చయ్య, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనుబాబు, అమ్మాపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామ స్పెషల్ ఆఫీసర్ తుమ్మ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సభ్యులు ముద్దం విక్రమ్ రెడ్డి, విద్యా అభివృద్ధి కమిటీ చైర్మన్ దేవుడి వెంకటరెడ్డి, మైరాడ సంస్థ బ్లాక్ కోఆర్డినేటర్ దాసు, ఎగ్జిక్యూటివ్ బందు దర్గయ్య పాల్గొన్నారు.

ఆహార భద్రత చట్టాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలి

- వ్యాకాసా జిల్లా కార్యదర్శి అలవాల వీరయ్య



నవతెలంగాణ-మరిపెడ

ఆహార భద్రత చట్టాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలని అట్లాగే కేంద్ర బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల నిరసనగా ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో వ్యవసాయ కూలీలు పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అల్వాల వీరయ్య పిలుపు నిచ్చారు. నర్సింహులపేట మండలం పడమటిగూడెం గ్రామంలో వ్యవసాయ కార్మికులను కలిసి కరపత్రాలతో సార్వత్రిక సమ్మెపై విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. వీరయ్య మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కేంద్ర బిజెపి ప్రభుత్వం దేశంలో అనుసరిస్తున్న ఆర్థిక మతత్వ విధానాల ఫలితంగా ప్రజల జీవనాదాయం పడిపోయి పేదల సంఖ్య పెరుగుతుందని వీరయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యాకాసా నాయకులు జిల్లా బాణాల రాజన్న, వ్యవసాయ కార్మికులు కొండ యాకయ్య, కొండా పూలమ్మ, ఐలోను పద్మ, మల్లికాంబ, జక్కుల వెంకటమ్మ పాల్గొన్నారు.

గ్రామీణ భారత్ బంద్‌ల జయప్రదం చేయండి

- ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు రవి



నవతెలంగాణ-తొర్రూరు

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న దేశ వ్యాపిత కార్మికుల 22వ సార్వత్రిక సమ్మె సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి పిలుపు నిచ్చారు. శుక్రవారం తొర్రూరులోని రిక్షా ఎగుమతి హమాలీలతో సమ్మె కరపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం రవి మాట్లాడుతూ మంచి రోజులు వచ్చాయని చెబుతున్న ప్రధాని మోడీ పేదప్రజానీకాన్ని మరింత పేదరికంలోకి మార్చి అంబానీ, ఆదానిలకు మోడీ విధానాలు ఉపకరించాయన్నారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం, నిజ వేతనాలు పడిపోవటం ఇలాంటి సమస్యలు పేద, మధ్యతరగతి ప్రజానీకాన్ని పట్టిపీడిస్తున్నాయని ఆరోపించారు. 46 కార్మిక చట్టాలను రద్దుచేసి 40 కోట్ల మంది కార్మికులను దోచుకోమ్మని 4 లేబర్ కోడ్‌లు మోడీ సర్కార్ తీసుకువచ్చి పెట్టుబడిదారీ కార్పోరేట్ శక్తులకు లాభం చేసిందని దుయ్యబట్టారు. దేశానికి అన్నం పెట్టే రైతును వ్యవసాయాన్ని పూర్తిగా దెబ్బతీశారన్నారు. రైతాంగానికి గిట్టుబాటు ధర చట్టం చేస్తానని ఇచ్చిన హామీ మార్చారన్నారు.అక్రమ కేసులు పెట్టి రైతు నాయకులను వేధిస్తున్నారన్నారు. మోడీ సర్కార్ విధానాలకు నిరసనగా ఈనెల16న దేశవ్యాప్త భారత్ బందును జయప్రదం చేయాలని రవి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, లక్ష్మయ్య, సాయిలు, మధు,యాకయ్య, మహేష్, రాము, వెంకన్న, బిక్షం, శ్రీను, యాకయ్య పాల్గొన్నారు.

త్రాగునీరు వృథా అరికట్టాలి

- మిషన్ భగీరథ, గ్రిడ్ డిఈ ఈవి స్వామిదాస్



నవతెలంగాణ-మరిపెడ

మిషన్ భగీరథ కింద సరఫరా అవుతున్న త్రాగునీరును కొంతమంది వృథా చేస్తున్నారని దానిని అరికట్టాలని, ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతీకుటుంబానికి 100లీటర్ల తాగునీరు అందించడమే మా లక్ష్యంగా భగీరథ సిబ్బంది కృషి చేస్తుందని, గ్రిడ్ మరిపెడ సబ్ డివిజన్ డీఈ ఈవి స్వామిదాస్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎండాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో ఆందోళన చెందవలసిన అవసరం లేదని శుద్ధి చేసిన నీరు అందించడానికి మిషన్ భగీరథ సిబ్బంది కృషి చేస్తుందన్నారు. 1610 హెబిటేషన్‌లకు 12 లక్షల మందికి అబ్బాయిపాలెం మిషిని భగీరథ పాలేరు సెగ్మెంట్ నుండి 170 ఎంఎల్ తాగునీరును 18మండలాలకు సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. పదవి విరమణ పొందిన సర్పంచుల సహకారంతో ప్రతి ఇంటికి తాగునీరు అందించినట్లు వివరించారు. ముఖ్యంగా ఏప్రిల్, మే నెలలో తాగునీరును వృథా చేయకుండా జాగ్రత్తగా వాడుకోవాలన్నారు. తాగునీరు మీరు పట్టుకోగానే మీ నల్ల ట్యాప్‌ను క్లోజ్ చేయాలన్నారు. మీ పక్కింటి వారికి మీ బజారులో వారికి, అందరికీ తాగునీరు అందే విధంగా చూడాలని కోరారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ గ్రిడ్ ఏఇలు నామ రాకేష్, నిశంక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'గృహ జ్యోతి' వివరాలు సేకరిస్తున్న విద్యుత్ సిబ్బంది



నవతెలంగాణ-బయ్యారం

గృహజ్యోతి కింద ఉచిత విద్యుత్ సరఫరా చేయడానికి విద్యుత్ శాఖ అధికారులు,సిబ్బంది అర్హులైన కుటుంబాలను గుర్తించే పనిలో పడ్డారు. రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, సెల్ ఫోన్ నెంబరు ఈ మూడింటిని ప్రాతిపదికగా తీసుకుని తొలిదశ గృహజ్యోతి పథకం అమలుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ క్రమంలో విద్యుత్ సిబ్బంది రేషన్ కార్డు, ఆధార్ కార్డు, సెల్ ఫోన్ నెంబరు ఈ మూడింటి వివరాలను మళ్లీ నమోదు చేస్తున్నారు. గత ఏడాది 200 యూనిట్ల వరకు వాడిన ఇళ్లకు ఇప్పుడు నెలకు ఉచితంగా 200 యూనిట్ల వరకు ఇస్తారు. గత ఏడాది ఒక ఇంటిలో నెలకు సగటున 90 యూనిట్లే వాడి ఉంటే దానికి పది శాతం కోటా కింద 9 యూనిట్లు కలిపి మొత్తం 99 యూనిట్లకు మాత్రమే ఉచితంగా కరెంటు ఇచ్చే విధానం కర్ణాటకలో అమలవుతోంది. ఇక్కడ కూడా దాన్నే అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వ యోచిస్తోన్నట్లు తెలుస్తోంది. అయితే జీవో విడుదలైతే మార్గదర్శకాల పై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఈ కార్యక్రమంలో మండల విద్యుత్ శాఖ ఏఈ సుమన్, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వృత్తి నైపుణ్య శిక్షణ శిబిరం ఏర్పాటు



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం మల్యాల వారి ఆధ్వర్యంలో మండలంలోని నాంచారి మడూర్ గ్రామంలో రైతు వేదిక వద్ద వృత్తి నైపుణ్య శిక్షణ శిబిరాన్ని ఏర్పాటుచేశారు. గత నాలుగు రోజులుగా శిక్షణ ఇవ్వడం జరిగిందని ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ మాలతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షెడ్యూల్ కులాలు ఉప ప్రణాళికలో భాగంగా 30 మంది మహిళలకు కుట్టు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా క్లాత్ కటింగ్, బాడీ కొలతలు, కుట్లు, అల్లికలు, మగ్గం వర్క్ నేర్పించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త కిషోర్ కుమార్, సృజన, ఏఈఓ జమున, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ కార్మికుల వేతనాలు చెల్లించాలి

- కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో సూపరింటెండెంట్‌కు వినతి

నవతెలంగాణ-గూడూరు

ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని ఏజెన్సీల ద్వారా కాకుండా ప్రభుత్వం నేరుగా వేతనాలు అందించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం గూడూర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లోని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు సూపరింటెండెంట్ కుడాక్టర్ వీరన్నకు వినతి పత్రం అందజేశారు. గత కొంతకాలంగా ప్రభుత్వ ఆసుపత్రిలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించాలని తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ పిలుపుమేరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోపు సంజీవ మాట్లాడుతూ మూడు నెలలుగా ఆసుపత్రిలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ సానిటేషన్ సెక్యూరిటీ పేషంట్ కేర్ ఉద్యోగులకు వేతనాలు రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నిలిచిపోయిన మూడు నెలల జీతాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఏ జ్యోతి,అజ్మీర తిరుపతి, విజయశేఖర్, ఈసీజీ కుందూరు కరుణాకర్ రెడ్డి, ఎలక్ట్రిషన్ లింగమూర్తి, డ్రైవర్ సాంబయ్య, సరోజ, లక్ష్మి, రంగమ్మ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

- ఎల్‌హెచ్‌పిఎస్ మండల కో కన్వీనర్ యాకూబ్

నవతెలంగాణ-నెల్లికుదురు

సేవాలాల్ మహారాజ్ జయంతి రోజును ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని ఎల్‌హెచ్‌పిఎస్ మండల కో-కన్వీనర్ గుగులోతు యాకోబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక విశ్రాంతిభవనంలో ముఖ్య నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ లంబాడీల ఆరాధ్య దైవం అని అన్నారు. లంబాడీల జీవితాలను ప్రభావితం చేసిన నాయకుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని, లంబాడీలు బంజారా జాతుల పరువు ప్రతిష్టల గురించి ముందుగానే ఊహించినా సంత్ సేవాలాల్ అహింసా సిద్ధాంతానికి పునాది వేసినారన్నారు. ఫిబ్రవరి 15న ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరి నాయక్, చంద్రు నాయక్, బిక్ష నాయక్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంఘం జిల్లా కార్యదర్శిగా హరి నాయక్



నవతెలంగాణ-గార్ల

తెలంగాణ గిరిజన సంఘం (టిజిఎస్) జిల్లా నూతన ప్రధాన కార్యదర్శిగా మండలంలోని ముత్తితండాకు చెందిన భూక్య హరి నాయక్ ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలో జగన్నాథం భవనంలో శుక్రవారం జరిగిన తెలంగాణ గిరిజన సంఘం జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో హరినాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గిరిజన సంఘంలో హరినాయక్ అనేక ఉద్యమాలు,పోరాటాలు చేస్తూ గిరిజనుల హక్కుల సాధన కోసం అనేక పోరాటాలు నిర్వహించారు. గత ఏడు సంవత్సరాలుగా సంఘంలో పనిచేస్తూ సంఘం ఇచ్చే ప్రతి పిలుపులో భాగస్వామ్యం అవుతూ తనవంతుగా అనేక పోరాటాలలో కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా హరినాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక గిరిజన జనాభా ఉన్న జిల్లా కేంద్రంలో వెంటనే ఐటీడీఏను ఏర్పాటు చేసి గిరిజనులకు, గిరిజన విద్యార్థులకు విద్య, వైద్యం పరంగా అభివృద్ధి జరిగే విధంగా కృషి చేయాలని లేనియెడల గిరిజన సంఘంతో పాటు మిగతా ప్రజాసంఘాలను, గిరిజన ప్రజలను పెద్ద ఎత్తున సమీకరించి దశలవారీగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. నాపై నమ్మకంతో జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు ఇచ్చినటువంటి రాష్ట్ర, జిల్లా నాయకులకు, గిరిజన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

జీజేహెచ్‌పీఎస్ మండలాధ్యక్షుడిగా సమ్మయ్య గౌడ్



నవతెలంగాణ-పెద్దవంగర

గౌడ జన హక్కుల పోరాట సమితి మండల నూతన అధ్యక్షుడిగా గంట్లకుంట గ్రామానికి చెందిన ఎరుకలి సమ్మయ్య గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం జీజేహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల వెంకటేశ్వర్లు గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి కమ్మగాని పరమేశ్వర్ గౌడ్, జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్మెట శ్రీనివాస్ గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తుల హక్కుల సాధన కోసం తన శక్తి మేరకు పోరాడతానన్నారు. గీత కార్మికుల సంక్షేమ లక్ష్యంగా సంఘాన్ని మరింత బలోపేతం చేస్తానని చెప్పారు. తన నియామకానికి సహకరించిన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎలికట్టె విజయ్ కుమార్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పొలిట్ బ్యూరో సభ్యులు మూల వెంకటేశ్వర్లు గౌడ్, రాష్ట్ర, జిల్లా బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



డాక్టర్ రవిని తొలగించాలి : బీఎస్పీ

నవతెలంగాణ-మరిపెడ

విధుల పట్ల నిర్లక్ష్యం వహించి శాఖపరమైన చర్యలకు గురై ఆరోపణలు ఎదుర్కొంటున్న డాక్టర్ గుగులోత్ రవిని తక్షణమే విధుల నుండి తప్పించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, ఆందోళనకారులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని బీఎస్పీ జిల్లా కార్యదర్శి, డోర్నకల్ అసెంబ్లీ ఇంచార్జ్ ఐనాల పరుశురాములు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని పార్టీ కార్యాలయంలో అఖిలపక్ష పార్టీల నేతలు, ప్రజా, కులసంఘాల సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో యుసిసిఆర్ఐ (ఎంఎల్), పార్టీ జిల్లా కార్యదర్శి ఆదిమూల రవి, సిపిఎం మండల నాయకులు కందాల రమేష్ మాట్లాడుతూ డాక్టర్ గుగులోత్ రవి గతంలో స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో మెడికల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తూ వద్దూరు భాగ్యలక్ష్మి పురిటినొప్పులతో కాన్పు కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన నేపథ్యంలో మృతికి కారణమయ్యాడని ఆరోపించారు. బాధితురాలికి న్యాయం చేయాలని శాంతియుతంగా ఆందోళన చేస్తున్న మాపై అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు, అప్పటి జిల్లా గ్రంధాల చైర్మన్ గుడిపూడి నవీన్ రావు ప్రోద్బలంతో బీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను వదిలేసి మిగతా 21 మందిపై అక్రమ కేసులు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. అట్టి కేసులను ఎత్తివేయకుండా తీవ్ర వ్యతిరేకతలు ఎదుర్కొంటున్న సదరు వైద్యాధికారి రవినీ తిరిగి అదే స్థానంలో నియమించడం పై అంతర్యం ఏమిటో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రామ చంద్రనాయక్ సమాధానం చెప్పాలని అఖిలపక్ష నేతలు డిమాండ్ చేశారు. తక్షణమే ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు స్పందించి సదరు వైద్యాధికారిని విధుల నుండి తప్పించి కేసులన్నింటిని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌ని కలిసి, దశలవారీగా ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి హలవత్ రంజిత్ నాయక్, ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షులు జనక స్వామి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు హనుమకొండ రంగన్న కెవిపిఎస్ జిల్లా నాయకులు జిన్నా లచ్చన్న, ప్రజాసంఘాలు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు సీఐగా ఫణీధర్

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు సిఐగా ఫణీధర్ బదిలీ పై వచ్చారు. శుక్రవారం జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇక్కడ సిఐగా పనిచేస్తున్న సత్యనారాయణ ఎస్‌బికి బదిలీ కాగా గూడూరు సిఐగా పని చేస్తున్న కే.ఫణీధర్ తొర్రూరు సీఐగా బదిలీపై వచ్చారు.



దాడి చేసి గాయ పర్చిన కేసులో...
ఇద్దరికి ఏడాది జైలు శిక్ష, జరిమానా

నవతెలంగాణ-మరిపెడ

మండలంలోని ఏల్లంపేట-సోమ్లాతండ గ్రామానికి చెందిన ఇద్దరికి తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత ఏడాది శిక్షతో పాటు జరిమానా విధించినట్లు మరిపెడ ఎస్సై ఎస్.కె తాహెర్ బాబా తెలిపారు.వివరాల ప్రకారం 2014లో ఏల్లంపేట శివారు సొమ్లతండ ఇంటికి వెళ్ళే బాటలో ముళ్ళ కంప ఎందుకు వేసారని అజ్మీర బాలాజి తండ్రి బోజ్యా అడిగినందుకు, అదే తండాకు చెందిన అజ్మీర మంగ్య తండ్రి రాము, అజ్మీర సుజాత భర్త మంగ్య మాలోత్, నానా బూతులు తిట్టి కొట్టిన కేసులో గొడవ జరుగగా ఏల్లంపేట శివారు సొమ్లతండా గ్రామానికి చెందిన అజ్మీర బాలాజి మరిపెడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్సై నాగభూషణం కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో సాక్ష్యాదారాలను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ డీ.గణేష్ ఆనంద్ వాదించారు. కేసు పూర్వాపరాలు పరిశీలించిన తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత తీర్పునిచ్చారు. ఎ-1 అజ్మీర మంగ్య, తండ్రి రాజు, ఎ-2 అజ్మీర సుజాత, భర్త మంగ్యకు ఏడాది జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి 1000 రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. కోర్ట్ కానిస్టేబుల్ రామ్ నారాయణను తొర్రూరు డీఎస్పీ వెంకటేశ్వర బాబు, సీఐ ఎల్.రాజు, ఎస్ఐ తాహేర్ బాబా అభినందించారు.

ఘనంగా దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తుంబూరు దయాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసి జాటోత్ ఝాన్సీలక్ష్మీ, మాజీ ఎంపిటీసి మాళోత్ వెంకట్ లాల్‌లు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జి.హరి కిషన్, బి.రవి, బి.హతిరాం, వెంకటేశ్వర్లు, జగదీష్, కోలా కుమార్ తదితరులున్నారు.

పలు కుటుంబాలకు సమ్మిగౌడ్ పరామర్శ



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని కోరుకొండపల్లి గ్రామంలో శుక్రవారం సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు కుటుంబాలను పరామర్శించారు. కోరుకొండపల్లికి చెందిన కదారి కొమరయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను, ఇటీవల అనారోగ్యంతో మరణించిన బిర్రు వెంకట నర్సమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కేజీల బియ్యం నెలకు సరిపడా నిత్యవసర వస్తువులను అందజేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి సమ్మి గౌడ్ ఫౌండేషన్ సహాయ సహకారాలు ఎల్లవేళలా మీ కుటుంబానికి అండగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బీరం గోపాల్ రెడ్డి, బీరం జయపాల్ రెడ్డి, ఎంపీటీసీ రాజు, మాజీ ఉపసర్పంచ్‌లు కొత్తపల్లి చంద్రయ్య, గుజ్జునూరి శివయ్య, నర్సింగోజు రాజు,ఎడ్ల వెంకన్న, గాదెగోని నరేష్, యర్నం శ్రీరాములు, దాసరి కొమురుమల్లు, బొల్లు సంతోష్, మాంకాల విలేఖరి సారయ్య, మండి పెళ్లి నాగరాజు నాగెల్లి మధు మంకాల వెంకన్న సామకూరి నరసయ్య, ఎడ్ల రవి తదితరులు పాల్గొన్నారు.

చుక్కా రామయ్య పౌండేషన్ చేయూత

నవతెలంగాణ-పాలకుర్తి


మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన గుండె వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం చుక్క రామయ్య ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మాచర్ల పుల్లయ్య మృతుడి కుటుంబాని పరామర్శించి వారికి 50 కేజీల బియ్యం అందించారు.ఈకార్యక్రమంలో చిక్కుడు రాములు, అనుముల మహేందర్, లింగంపల్లి రామస్వామి, నర్సయ్య పాల్గొన్నారు.

పివికి భారతరత్న అవార్డు పట్ల హర్షం

నవతెలంగాణ-పాలకుర్తి

భారత మాజీ ప్రధాని పివి నరసింహారావుకు భారతరత్న అవార్డు ప్రకటించడం పట్ల పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని పివి నరసింహారావుకు భారతరత్న అవార్డు ప్రకటించడం భారత ప్రజలు, తెలంగాణ ప్రజలు గర్విస్తున్నారని తెలిపారు. భారతరత్న అవార్డు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి పాలకుర్తి నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

పాఠశాలలో కుష్టు వ్యాధిపై అవగాహన



నవతెలంగాణ-తాడ్వాయి

జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కాటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రంజిత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా డాక్టర్ రంజిత్ మాట్లాడుతూ కుష్టు వ్యాధి మైక్రో బ్యాక్టీరియా లేప్రే అనే బ్యాక్టీరియా వల్ల వస్తుందన్నారు. స్పర్శ ఉత్సవాల్లో భాగంగా ఈనెల 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కుష్టు వ్యాధికి అన్ని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా మందులు పంపిణీ చేస్తామన్నారు. విద్యార్థులతో కుష్టు వ్యాధి నివారణకు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కాటాపూర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాల హెచ్ఎం, కాటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెచ్ఈఓ సమ్మయ్య, ఎంఎల్‌హెచ్‌పి ఆస్పియా, హెల్త్ అసిస్టెంట్(ఎఫ్) చంద్రకళ, హెచ్ఏ నవలోక, ఉపాధ్యాయులు, ఆశాలు కవిత, అనిత తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శనివారం | ఫిబ్రవరి 10, 2024 | www.navatelangana.com

అధైర్య పడొద్దు బీఆర్ఎస్ అండగా ఉంటుంది : పుట్టా



నవతెలంగాణ-మల్హర్ రావు

అధైర్య పడొద్దు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, పెద్దపల్లి జిల్లా జెడ్పి చైర్మన్ పుట్ట మదుకర్ అన్నారు. కాటారం రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షుడు కుడుదుల రాజబాపు అనారోగ్యంతో హన్మకొండ పట్టణంలో శ్రీనివాస్ పినాకిల్ ఆసుపత్రిలో చికిత్స పోకడుతున్న నేపథ్యంలో పెద్దపల్లి జెడ్పిచైర్మన్ పుట్ట మధుకర్, పుట్ట శైలజ దంపతులు శుక్రవారం పరామర్శించి, కుటుంబ సభ్యులను ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుకొన్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి స్కీం లబ్ధిదారుల వివరాలు నమోదు



నవతెలంగాణ-గణపురం

ప్రజా పాలన 500 గ్యాస్ కలెక్షన్ల కోసం అర్జీదారులు దరఖాస్తు లు చేసుకున్న వివరాలను ప్రజా పాలన యాప్ లో నమోదు చేస్తున్నట్లు డిఆర్డిఓ పిడి పురుషోత్తం తెలిపారు శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన మహాలక్ష్మి గ్యాస్ స్కీంలో తప్పుడు నివేదిక సమర్పించిన లబ్ధిదారులకు ఫోన్ చేసి సరైన వివరాలు సేకరించి ప్రజా పాలన యాప్ లో నమోదు చేస్తున్నారు అర్జీదారులు ఆధార్ రేషన్ కార్డు, గ్యాస్ కనెక్షన్ నెంబర్ లను ఒకటికి రెండుసార్లు క్షుణ్ణంగా పరిశీలించి ఆన్లైన్లో పొందుపరిచిన వివరాలు ధరఖాస్తులో ఉన్న నెంబర్లను బేరుజు కాకపోవడంతో టీములుగా ఏర్పాటు చేసి వివరాలను ఆ యాప్ లో నమోదు చేస్తున్నారు ఈనెల 10వ తారీకు వరకు చివరి తేదీ ఉండడంతో పనులను వేగవంతంగా చేపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓల అరుంధతి, పంచాయతీ కార్యదర్శి విజేందర్ సీసీ బాబా తదితరులు పాల్గొన్నారు.

రమాబాయి అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-మల్హర్‌రావు

బారత రాజ్యాంగ నిర్మాత, బారత రత్న డా.బాబా సాహెబ్ అంబెడ్కర్ సతీమణి మాత రమాబాయి అంబేద్కర్ 126వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని అల్‌ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ రిజిస్ట్రేషన్ 542 (ఏఈడబ్ల్యుఎస్) జాతీయ అధ్యక్షురాలు వేముల జ్యోతి, రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 11న ఆదివారం మల్హర్ మండలంలోని కొయ్యూర్ కమ్యూనిటీ హాల్లో రమాబాయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అల్ ఎంప్లాయిస్ సొసైటీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్, కాళేశ్వరం జోనల్ యూత్ అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్ తెలిపారు. మండల కేంద్రమైన తాడిచెర్లలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల ఎంపిపి చింతలపల్లి మల్హర్ రావు,ఎంపిడిఓ నరసింహామూర్తి,ఏపీఓ హరీష్ లు జయంతి ఉత్సవాల ఆహ్వాన కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు మాట్లాడారు అల్ ఎంప్లాయిస్ సొసైటీ ఆధ్వర్యంలో సామాజిక కార్యక్రమాలు చేస్తున్న నేపథ్యంలో ఈ జయంతి ఉత్సవాలను,మాజీ సర్పంచ్ ల సన్మానోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు.మెరుగైన సమాజ నిర్మాణం కషి చేయాలనుకునేవారు,మహనీయుల అభిమానులు మంథని,కాటారం డివిజన్ల నుంచి ఉద్యోగులు,కార్మికులు,కర్షకులు,అంబేద్కర్ వాదులు, విద్యార్థులు, మేధావులు,కులమత,లింగ విబేధాలు లేకుండా సబండా వర్గాల ప్రజలు వందలాదిగా స్వచ్ఛందగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఉత్సవాలకు హాజరైన ప్రతి ఒక్కరికి సొసైటీలో ఉన్న వనరుల మేరకు మాత రమాబాయి జీవిత చరిత్ర గ్రంథాలను ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బండి సుధాకర్,చొప్పరి రాజయ్య, ఎంపిడిఓ సిబ్బంది, ఉపాది హామీ సిబ్బంది పాల్గొన్నారు.

భేటి బచావో-భేటి పడావో



నవతెలంగాణ-మల్హర్‌రావు

ఆడపిల్లలకు రక్షణ కల్పించాలని చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్టు ఆపిసర్ రాధిక,మిషన్ శక్తి ఇంచార్జి కోఆర్డినేటర్ జి అనూష అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమ అధికారి నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో మండల కేంద్రమైన తాడిచెర్లలో జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాన కార్యక్రమానికి ముఖ్యదితిగా మండల ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు, మిషన్ శక్తి ఇంచార్జి అనూష హాజరై మాట్లాడారు దేశ వ్యాప్తంగా భేటి బచావో,భేటి పడావో నినాదంతో బాలబాలికలు ఎదుర్కొంటున్నా లింగ అవమానతపై ప్రజలకు అవగాహన పెంపొందించి, బాలికలకు చట్టపరమైన హక్కులను నాణ్యమైన విద్య, వైద్యం, పోషకాహారాన్ని అందించేలా చూడాలన్నారు.18 సంవత్సరాలు నిండకుండా అమ్మాయిలకు, 21 సంవత్సరాలు నిండకుండా అబ్బాయిలకు వివాహం చేయకూడదన్నారు.బాల్య వివాహాలు నిరోధక చట్టం 2006 ప్రకారం చట్టరీత్యా నేరమని తెలిపారు.అలాగే 1098,14567 అనేటోల్ ప్రి నెంబర్లు గురించి వివరించారు.మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి 181 టోల్ ప్రి నెంబర్ ను మహిళలు ఆపద సమయంలో ఉపయోగించుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ సరస్వతి, హస్కూల్ ప్రధానోపాధ్యాయుడు మల్కా భాస్కర్‌రావు, మోహిమోద్దీన్, సురేష్, ఉపాధ్యాయులు, అంగన్ వాడి టీచర్లు పాల్గొన్నారు.

దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



నవతెలంగాణ-కోల్‌బెల్ట్

మోడీ నిరంకుశత్వవిధానానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికులు నిర్వహించ తలపెట్టిన సమ్మెనుజయప్రదం చేయవలసిందిగా సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కంపేటి రాజయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం భూపాలపల్లి ఏరియా కేటికే-1 ఇంక్లైన్ వద్ద సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం (సిఐటి యు) పిట్ కమిటీ ఎన్నిక అనంతరం రాజయ్య మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను అవలం బిస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్‌పరం చేస్తూ, 44 కార్మిక చట్టాల ను నాలుగు కోడులుగా కుదిస్తూ చట్టాలు చేయడానికి నిరసిస్తూ జాతీయ కార్మిక సంఘాలైన సిఐటియు, ఏఐటీయూసీ, ఐఎన్‌టియు సి, హెచ్‌ఎంఎస్ తలపెట్టిన సమ్మెను కాంట్రాక్టు కార్మికులంతా జయప్రదం చేయాలని కోరారు. పిట్ కమిటీ ఎన్నికలో భాగంగా అధ్యక్షులుగా తాటికొండ కర్నా కర్, ప్రధాన కార్యదర్శిగా కల్లేపల్లి మహేందర్, ట్రెజరర్ గా బిడ్డల చంద్రశేఖర్ నియమితులైనారు. నూతన కమిటీకి రాజయ్య శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోకిడి శ్రీనివాస్, కే.కొమురయ్య, ఎండి. సర్వర్, జే.లక్ష్మయ్య, జి. బుచ్చి రాములు, జే. ఓదెలు, బి. సారయ్య, ఎం. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గృహజ్యోతి అర్హుల వివరాల సేకరణ

మహాదేవపూర్ : రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లా అమలు చేస్తున్న నేపథ్యంలో గహజ్యోతి ఉచిత విద్యుత్ అమలుపై చేస్తున్న కసరత్తులో భాగంగా శుక్రవారం మండలంలోని బెగుళూరు గ్రామంలో విద్యుత్తు రెవెన్యూ అధికారులు అర్హుల వివరాలను సేకరించారు ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటా తిరుగుతూ వివరాలు సేకరించి అర్హులను గుర్తించే కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యుత్ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ఆశావర్కర్లకు పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి

కలెక్టర్ కార్యాలయం ఎదుట సిఐటియు ధర్నా



నవతెలంగాణ-భూపాలపల్లి

ఆశా వర్కర్లకు పెండింగ్ పారి తోషకాలు తక్షణమే చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బంద సాయిలు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటి యు) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రతి నెల రెండవ తేదీన పారితోషికాలు ఆశ వర్కర్ల అకౌంట్ లో జమ అయ్యేవని, కానీ ఇప్పుడు రెండు నెలలు దాటిన ఆశా వర్కర్లకు నేటికీ పారితోషకాలు అ కౌంట్లో రాలేదని తెలిపారు పారితోషకాలు నెలల తరబడి రాకపోవడంతో కుటుంబాల కోసం అప్పుచేసి బతకాల్సిన దుర్భర పరిస్థితి నెలకొందన్నారు. 18 సంవత్సరాల నుండి ఆశా వర్కర్లు పనిచేస్తున్నారని వీరంతా మహిళలు బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు. వీరికి నేటికీ కనీస వేతనం ఇవ్వడం లేదన్నారు. కనీసం ఫిక్స్ వేతనం కూడా ప్రభుత్వం ఇంకా నిర్ణయం చేయలేదని తెలిపారు. ప్రభుత్వం చెల్లిస్తున్నవి చాలీచాలని అతి తక్కువ పారితోషికాలు మాత్రమే ఇవి కూడా సకాలంలో రాకపోవడంతో ఆశాలు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అందుతున్నాయని, మరోవైపు పండుగలు క్రిస్టమస్, కొత్త సంవత్సరం, సంక్రాంతి పండుగలు కూడా ఈ కాలంలో రావడం జరిగిందన్నారు. పారితోషికం లేని అభయ హస్తం మహాలక్ష్మి తదితర అదనపు పనులు ఆశాలతో చేయించకూడదని డిమాండ్ చేశారు. ఏఎన్సి,డెలివరీల పేరుతో టార్గెట్స్ పెట్టి ఆశలను భయభ్రాంతులకు గురి చేస్తున్న విధానాన్ని రద్దు చేయాలన్నారు. సమ్మె సందర్భంగా అధికారులు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుకూలంగా పారితోష్కాలను 18వేల రూపాయలకు పెంచి,ఫిక్స్ వేతనం నిర్ణయించాలన్నారు. 2021 జులై నుండి డిసెంబరు వరకు ఆరు నెలల పిఆర్సి ఏరియాస్ వెంటనే చెల్లించాలని, కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలవెనుసులు నెలకు 1000 చొప్పున 16 నెలల బకాయి డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆశలకు ఈఎస్ఐ సౌకర్యం ఉద్యోగ భద్రత కల్పించాలని,ప్రమాద బీమా సౌకర్యం ఐదు లక్షలు ఇవ్వాలన్నారు. ఆశలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, మహాలక్ష్మి తదితర సంక్షేమ పథకాలు అన్నిటిని ఆశలకు వర్తింపజేయాలని, ప్రమోషన్స్ సౌకర్యం కల్పించాలని, వెయిటేజ్ మార్కులు నిర్ణయం చేయాలి మట్టి ఖర్చులు 50 వేలు చెల్లించాలన్నారు. టీబి, స్పూటం డబ్బాలను ఆశలతో మోపించే పనిని రద్దు చేయాలని, టీబి లెప్రసీ తదితర పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలి ఆశలకు పని భారం తగ్గించి జాబు చార్టును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 32 రకాల రిజిస్టర్స్ వెంటనే ప్రింట్ చేసి ప్రభుత్వం సప్లై చేయాలని, క్వాలిటీతో కూడిన యూనిఫామ్స్ ఇవ్వడంతోపాటు ప్రసూతి సెలవుల పైన ఉత్తర్వులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల జిల్లా అధ్యక్షురాలు విజయ, సిఐటియు జిల్లా నాయకులు వెలిశెట్టి రాజన్న, రమేష్, రాజేందర్, శ్రీధర్ ,మరియు ఐరెడ్డి తిరుమల, రాధిక, సరిత,శైలజ విజయ,లావణ్య,కుమారి, సునీత తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల సంక్షేమనికి 5శాతం నిధులు కేటాయించాలి

ఎన్‌పిఆర్‌డీరాష్ట్ర కార్యదర్శి ఎం.అడివయ్య



నవతెలంగాణ-భూపాలపల్లి

రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల సంక్షేమనికి 5శాతం నిధులు బడ్జెట్ లో కేటాయించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర కార్యదర్శి యం. అడివయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కారల్ మార్క్స్ కాలనీలో శ్రామిక భవనంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జయశంకర్ భూపాలపల్లి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అడివయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 40లక్షల మంది వికలాంగులు ఉన్నారని వీరిలో కొంతమందికే ఆసరా పెన్షన్స్ వస్తున్నాయని అన్నారు.2014నుండి పెండింగ్ లో ఉన్న ఆసరా పెన్షన్స్ వెంటనే మంజురు చేయాలని డిమాండ్ చేశారు.ఉద్యోగ నియామకాల్లో శరీరక వికలాంగుల రోస్టర్ 10లోపు తగ్గించేందుకు స్టేట్ సభర్డినేట్ సర్వీస్ రూల్స్ మార్చాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాక్ పోస్టుల భర్తీ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని, ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో 4శాతం వికలాంగులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. నర్సింగ్ ఆఫీసర్స్ ఉద్యోగ నియామకాల్లో వికలాంగులకు 4 శాతం రిజర్వేషన్స్ కేటాయించలేదని అన్నారు. వికలాంగుల సమస్యలను ప్రత్యేక సమస్యలుగా గుర్తించాలని, వికలాంగుల హక్కుల చట్టం, 2016 (ఆర్ పి డి చట్టం) ప్రకారం ప్రస్తుతమున్న అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను వికలాంగులకు అనుకూలంగా మార్చాలని అన్నరు. బడ్జెట్‌కు అనుగుణంగా,వికలాంగుల కోసంప్రత్యేక వైకల్య బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలని, మంత్రిత్వ శాఖల్లో 5శాతం నిధులు వికలాంగులకు కేటాయించాలని డిమాండ్ చేశారు.2016ఆర్‌పిడి చట్టంలోని వివిధ ఆదేశాలను నెరవేర్చడంతో పాటు, మానసిక ఆరోగ్య సంరక్షణ చట్టం, 2017 అమలు కోసం ఆరోగ్య , కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ కింద కూడా వికలాంగుల సాధికారత విభాగానికి డీఈపిడబ్ల్యూ డి నిధులు పెంచలని అన్నారు. రైల్వేలు మరియు ఇతర రవాణా మార్గాల కోసం నిర్దేశించిన "యాక్సెస్సుబ్ల్ ఇండియా" లక్ష్యాలను చేరుకోవడానికి బడ్జెట్ లో కేటాయింపులు పెంచాలని డిమాడ్ చేశారు. కేటాయి. సహాయాలు, ఉపకరణాలపై జిఎస్టి ని తీసివేయాలని డిమాండ్ చేశారు.

ప్రైవేట్ రంగంలో అన్ ఎయిడెడ్ ఉన్నత విద్యా సంస్థలలో రిజర్వేషన్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ పథకంలో వికలాంగులందరికీ జాబ్ కార్డ్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తీవ్రవైకల్యం కలిగిన వికలాంగులు, సంరక్షకులకు ప్రత్యేక అలావెన్స్ ఇవ్వాలని అన్నారు.వైకల్యానికి సంబంధించిన ఖర్చులను పరిగణనలోకి తీసుకుని, ఇలాంటి పథకాలలో ఆర్ పి డి చట్టం ద్వారా 25% కంటే తక్కువ కాకుండా అదనపు కేటాయింపులు చేయాలి. ఢిల్లీ హైకోర్టు నిర్దేశించిన విధంగా వికలాంగులందరికీ ఏ ఏ వై కార్డులు ఇవ్వలని అన్నారు వికలాంగులందరికీ ఉచిత మరియు సార్వత్రికఆరోగ్య కవరేజీ ఆరోగ్యం హక్కుగా జీవనోపాధి, గహనిర్మాణం కోసం అలాగే లైంగిక, పునరుత్పత్తి హక్కులసాధన కోసం వైకల్యం ఉన్న మహిళలకు మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ సమావేశంలో శేఖర్, సదయ్య, మల్లయ్య శ్రీనివాస్, శివరామకష్ణ, తిరుపతి,స్వామి, నాగరాజు, రాజేందర్, సతీష్‌లు పాల్గొన్నారు

ఎన్‌పిఆర్‌డి జిల్లా కమిటి ఎన్నిక

ఎన్ పి ఆర్ డి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు గా బి సాయిలు, అధ్యక్షులుగా జి. శేఖర్, ఉపాధ్యక్షులు గా కె శ్రీనివాస్ ,కార్యదర్శిగా బి సదయ్య, సహాయ కార్యదర్శి గాఎస్ మల్లయ్య, కోశాధికారి గా డాక్టర్ సంభయ్య, కమిటి సభ్యులుగా శివరామకష్ణ, టి స్వామి, పి రాజేందర్, తిరుపతి, లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

విద్యారంగ సమస్యల పరిష్కారంలో విఫలం

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో జరిగిన ఎస్ఎఫ్ఐ జిల్లా స్థాయి కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.... విద్య రంగ సమస్యల పైన ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ , ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని జిల్లా వ్యాప్తంగా ఉన్న మండలాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసి విద్యార్థులకు చదువుకోవడానికి కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి హాస్టల్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఎస్ఎంఎస్ హాస్టల్ కి సొంత భవనాలు లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జిల్లా వ్యాప్తంగా గురుకులాలు కేజీబీవీలకు సంత భవనాలు లేక అందులో చదువుకున్నటువంటి విద్యార్థులకు అనేకమైనటువంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని లేనియెడల సమరశీలి పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొడ్డు స్మరణ, కుమ్మరి రాజు, జిల్లా కమిటీ సభ్యులు చెన్నూరు రాజు, కాటారం డివిజన్ కార్యదర్శి బొడ్డు కిషోర్, జిల్లా కమిటీ సభ్యురాలు దుర్గం నవ్య తదితరులు పాల్గొన్నారు.


బొమ్మపూర్ క్రాస్‌రోడ్ వద్ద వాహనాల తనిఖీలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోనిబొమ్మపూర్ ఎక్స్ రోడ్ వద్దశుక్రవారం సాయంత్రం ఎస్సై కే ప్రసాద్ ఆధ్వర్యంలోవాహనాలతనకీలు చేపట్టారుఈ సందర్భంగా చేపట్టిసరియైన ధ్రువీకరణలేని వాహనదారులకుజరిన మా విధించిఅనుమానితులను ప్రశ్నించి వదిలిపెట్టారుతప్పనిసరిగా వాహనదారులు హెల్మెట్ ధరించాలనిమద్యం తాగే వాహనం నడపకూడదని హెచ్చరించారు. ఆయన వెంట సివిల్ సిఆర్పిఎఫ్ పోలీసులు ఉన్నారు.

గణపురం సొసైటీ చైర్మన్ ఎన్నిక వాయిదా

కోరం లేక నేటికీ వాయిదా వేసిన డిసిఒ



నవతెలంగాణ-గణపురం

గణపురం ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం పాలకమండలి చైర్మన్ ఎన్నికకు కోరం లేకపోవడంతో ఎన్నికను వాయిదా వేసినట్లు జిల్లా సహకార అధికారి శైలజ శుక్రవారం తెలిపారు. గత నెల12న గణపురం పీఏసీఎస్ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డిపై అధికార కాంగ్రెస్ సభ్యులు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టిన సందర్భంలో ఈనెల 5న అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో నేడు నూతన ఛైర్మన్ ఎన్నిక ప్రక్రియకు డీసీవో నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. కాగా మెజారిటీ సభ్యులు హాజరుకాకపోవడంతో రేపటికి వాయిదా చేసినట్లు డీసీవో తెలిపారు.

సొసైటీ చైర్మన్ గా కన్నెబోయిన కుమార్ యాదవ్?

గణపురం సొసైటీ చైర్మన్ గా కన్నెబోయిన కుమార్ యాదవ్ ను నియమించే అవకాశం ఉంది గణపురం సొసైటీ చైర్మన్ పై అవిశ్వాసం పెట్టగా శుక్రవారం నూతన చైర్మన్‌ను ఎన్నుకునే అవకాశం ఉండగా వైస్ చైర్మన్ గా ఉన్న సిరిగినేని బాబురావు డైరెక్టర్ కన్నెబోయిన కుమార్ యాదవ్ ఇద్దరి మధ్య పోటీ ఉంది అధిష్టానం కన్నెబోయిన కుమార్ యాదవ్ పేరు ఖరారు చేసినట్లు సమాచారం దీంతో వైస్ చైర్మన్ బాబురావు తో చర్చలు జరిపారు దీనికోసం చైర్మన్ ఎన్నిక వాయిదా వేశారు బాబు రావు ను ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ నాయకులు బుజ్జగిస్తున్నారు ఏది ఏమైనా నేడు చైర్మన్ గా కన్నబోయిన కుమార్ యాదవ్ ను ఎన్నుకునే అవకాశం ఉంది.

గురుకుల ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి

గురుకులాలలో ఐదవ తరగతిలో ప్రవేశాలకు ఆదివారము నిర్వహించే ప్రవేశ పరీక్ష కోసం మండలకేంద్రంలోని మహాత్మా జ్యోతిబా గురుకుల పాఠశాలలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చీఫ్ సూపరెండెంట్ ప్రిన్సిపాల్ అలుబోజు వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రతి విద్యార్థి పరీక్ష సమయానికి గంట ముందే పరీక్ష హాల్లోకి అనుమతించబడునని విద్యార్థులు గంట ముందుగా పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. అంతేకాకుండా విద్యార్థి పరీక్ష కేంద్రానికి వచ్చే టప్పుడు హాల్ టికెట్ తో పాటుగా విద్యార్థి యొక్క ఆధార్ కార్డును కూడా చూపించవలసి ఉంటుందని ఆధార్ కార్డు వెంట తీసుకుని రావాలని ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించబడుతుందని తల్లిదండ్రులు, విద్యార్థులు సహకరించాలని కోరారు.

చిన్నారుల ప్రాణరక్షణలో 108 అంబులెన్స్



నవతెలంగాణ-మహాదేవపూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 108 అంబులెన్స్ చిన్నారుల ప్రాణ రక్షణలో ఉపయోగపడుతుందని 18 వాహనాల జిల్లా మేనేజర్ మెరుగు రమేష్ అన్నారు శుక్రవారం మండలంలోని అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఆశ డే సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అధునాతన సౌకర్యాలతో చిన్నారుల ప్రాణ రక్షణకు ప్రభుత్వం 108 అంబులెన్స్ లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అన్నారు. అనారోగ్యంతో ఉన్న చిన్నారుల కు మెరుగైన వైద్య సేవలు అందించడానికి పట్టణ ప్రాంతాలకు తరలించే అవకాశం ఉంటుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అలాగే ఎఫ్ హెచ్ ఎస్ పార్తివవాహనం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉంటుందని దీనిని కూడా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు రామారావు సూపర్వైజర్ నిర్మల ఈఎంటి తిరుపతి పైలట్ ఓదెలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

పివికి భారతరత్న ప్రకటించడంపై మంత్రి దుద్దిళ్ల హర్షం

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ బిడ్డ,మాజీ ప్రధాని, ఆర్థిక సంస్కరణల సష్టి కర్త, బహుభాషా కోవిదుడు పీవి నరసింహ రావుకు కేంద్ర ప్రభుత్వం భారత రత్న ప్రకటించడం పట్ల తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమల, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా దుద్దిళ్ల మాట్లాడారు దేశ ప్రధానిగా పివి చేసిన సేవలు గుర్తు చేసుకోవడంతో పాటు పీవీ కి భారత రత్న ప్రకటించాలని అనేక సార్లు కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసిందన్నారు. ఇప్పటికైనా పీవీ సేవలు గుర్తించి భారతరత్న ప్రకటించినందుకు కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.మంథని నియోజక వర్గం నుంచి రాజకీయ అరంగేట్రం చేసిన పీవీ నరసింహారావు దేశ ప్రధాని స్థాయి వరకు ఎదిగారని తెలిపారు. పూర్వం మంథని ఎమ్మెల్యేగా పీవీ నరసింహారావు పని చేశారని, అనంతర కాలంలో తన తండ్రి శ్రీపాదరావు కూడా అదే నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారని, ఇప్పుడు తాను కూడా మంథని నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తుండడం సంతోషంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం పీవీకి భారతరత్న ప్రకటించడం కేవలం మంథని ప్రజలకే కాకుండా ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలకు గర్వకారణమని స్పష్టం చేశారు.

జెడ్పి చైర్మన్ పుట్ట హర్షం

తెలంగాణ బిడ్డ, భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు దేశ అత్యున్నత పురస్కారం 'భారతరత్న' దక్కడం పట్ల పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పుట్ట మాట్లాడారు మంథని ఎమ్మెల్యేగా మూడుసార్లు గెలిచిన పీవీ నరసింహారావు ఉమ్మడి రాష్ట్ర మంత్రిగా ముఖ్యమంత్రిగా ఎన్నో పదవులు అనుభవించి ప్రధాన మంత్రిగా దేశానికే వన్నెతెచ్చాడని ఆయనను కొనియాడారు. ఈ పురస్కారం తెలంగాణ ప్రజలకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి ఆయన కతజ్ఞతలు తెలిపారు.పీవీకి 'భారతరత్న' ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్రమోదీకి ధన్యవాదాలు తెలిపారు. "భారాస ప్రభుత్వం ఘనంగా పీవీ శతజయంతి ఉత్సవాలను నిర్వహించిందని. ఆయనకు భారతరత్న ప్రకటించాలని బిఆర్ఎస్ పార్టీ తరపున కోరడం జరిగిందని,.పీవీకి ఈ అత్యున్నత పురస్కారం రావడం యావత్ తెలంగాణకు గర్వకారణం" అని ఆయన పేర్కొన్నారు.

గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రానికి చెందిన పోషల మల్లయ్య (52) అనే గీతా కార్మికుడు శుక్రవారం ఉదయం తాటిచెట్టు పైనుండి పడి తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం. పోశాల మల్లయ్య వత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కుతున్న క్రమంలో కాలు జారీ తాడిచెట్టు పైనుండి కింద పడిపోవడంతో తలకు, కుడి చేయి, నడుముకు తీవ్ర గాయాలయ్యాయి. తోటి గీత కార్మికులు వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం ములుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయాల పాలైన పోశాల మల్లయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గీత కార్మికులు విజ్ఞప్తి చేశారు.

ఆరాధ్య దైవ విగ్రహాల ప్రాణ ప్రతిష్ట

నవతెలంగాణ-మహాముత్తారం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహా ముత్తారం మండలం బోర్లగూడెం గ్రామానికి చెందిన నాయకపోడు కుల ఆరాధ్య దైవం అయినా లక్ష్మీదేవర, కిష్టస్వామి పోతురాజు పలు దేవతల విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్య క్రమం నిర్వహించారు. దీని ప్రధాన పూజారి భీముని అశోక్ చే నిర్వహించడం జరిగినది .ఇట్టి కార్యక్రమానికి విచ్చేసిన గ్రామ పెద్దలు గంట కొండల్ రెడ్డి తూడి భాస్కర్ రెడ్డి ఠాకూర్ రవీందర్, మాలో త్ నవరామ్, బైరి కొమ్మయ్య, ఇనుముల మల్లేష్, చిరంజీవి పలువురు పాల్గొన్నారు.

సర్పంచ్‌కు ఆత్మీయ వీడ్కోలు

మహాముత్తారం : గ్రామ అభివద్ధికి అహర్నిశలు శ్రమించి, అభివద్ధి పథంలో తమ గ్రామాన్ని ముందుంచిన రెడ్డిపల్లి సర్పంచ్ అజ్మీర విమల పుల్ సింగ్ నాయక్ కీ గ్రామస్తులు ఆత్మీయ వీడ్కోలు తెలిపి, సన్మానించారు. ఫిబ్రవరి 1 నాటికి పదవీ కాలం పూర్తి అయిన రెడ్డిపల్లి సర్పంచ్ మరియు వార్డు సభ్యులకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు హాజరై మాట్లా డారు గ్రామంలో ప్రజా సేవ చేస్తే గుర్తింపు తప్పకుండా ఉంటుందని అన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఆర్‌డిఎఫ్ విద్యార్థులు



నవతెలంగాణ-పర్వతగిరి

ఈ నెల 4న వరంగల్ జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ అథ్లెటిక్ ఎంపికలను జె ఎన్ ఎస్ స్టేడియంలో నిర్వహించారు. ఈ పోటీలకు మండలం లోని కల్లెడ ఆర్ డి ఎఫ్ పాఠశాల నుండి 15 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కాగా వీరిలో ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. బి.సంజుభార్గవ్ 7వ తరగతి 12ఏళ్లలోపు 400 మీటర్లలో మొదటి స్థానంలో నిలిచాడు. అలాగే జి.హర్షిణి 4వ తరగతి 10 ఏళ్లలోపు 300 మీటర్లలో ప్రథమ స్థానం సాధించింది. ఎం. పౌర్ణమి 4వ తరగతికి 10 ఏళ్లలోపు లాంగ్‌జంప్‌లో 3వ స్థానం కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా ముగ్గురు విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు శుక్రవారం వారిని అభినందించారు. నేడు ఖమ్మం జిల్లా కొత్తగూడెంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ అశోక చారి, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ మహేందర్ లు తెలిపారు.

రెజ్లింగ్ పోటీల్లో శివాని విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-నర్సంపేట

రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీల్లో శివాని పబ్లిక్ స్కూల్ (గీతాంజలి గ్రూప్ ఆఫ్‌స్కూల్) విద్యార్థులు ప్రతిభను చా టుకున్నారు. ఈనెల 7వ, 8వ తేదీల్లో జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్‌జూనియర్స్ రెజ్లింగ్ పోటీల్లో 68 కిలోల బరు వు గల గ్రీకోరోమన్ విభాగంలో విద్యార్థి భానోతు తరుణ్ ఉత్తమ ప్రతిభ కనబరచి సిల్వర్ మెడల్ గెలుచుకున్నాడు. వరంగల్ జిల్లాస్థాయి రెజ్లింగ్ పోటీల్లో 68 కిలోల గ్రీకో రోమన్ విభాగంలో, 74 కిలోల ఫ్రీస్టైల్ విభాగంలో గుగులోతు వినయ్ అనేవిద్యార్థి గోల్డ్ మెడల్స్ సాధించాడు. ప్రథమ బహుమతులు గెలిచిన బానోత్ తరున్, గుగులోత్ వినయ్‌ను గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ వేములపల్లి సుబ్బారావు, డాక్టర్ కంభంపాటి ప్రతాప్, శ్రీరామ్ కిరణ్, బాలాజీ సాయి విశ్వనాద్, కొనకంచి రామకృష్ణ, గిరగాని రాహుల్ వర్మ గంధము స్వాతి- దేవేందర్, ప్రిన్సిపాల్ మొలుగూరి సురేందర్ అభి నందించారు.

దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లు అందిస్తాం

- సూపరింటెండెంట్ డాక్టర్ నరసింహస్వామి



నవతెలంగాణ-వర్ధన్నపేట

జిల్లాలోని దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షలు నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికి సదరమ్ ధ్రువపత్రాలు జారీ చేయబడతాయి అని వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ నరసింహ స్వామి తెలిపారు. వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో డి ఆర్ డి ఎ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సదరం శిబిరానికి వరంగల్ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 160 మంది దివ్యాంగులు దరఖాస్తు చేసుకోగా 130 మంది హాజరయ్యారు. శిబిరానికి హాజరైన దివ్యాంగులకు సంబంధిత విభాగం వైద్యులు నిర్ధారణ పరీక్షలు నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపర్డెంట్ నరసింహ స్వామి మాట్లాడుతూ అర్హులైన దివ్యాంగుల అందరికీ జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థ కార్యాలయం నుండి సర్టిఫికెట్లను అందజేయనున్నట్లు డి ఆర్ డి ఎ పెన్షన్ విభాగం అధికారుల ద్వారా ధ్రువ పత్రాలు జారీ చేయబడతాయి అని ఆయన పేర్కొన్నారు. ఈ సదరన్ శిబిరంలో వైద్యాధికారులు డాక్టర్లు ఎం.ప్రదీప్ కుమార్, ఫిజియో తెరపేస్ట్ వీరయ్య, అర్థో విభాగం డా. గౌతమ్ చౌహాన్ నరసింహారెడ్డి, డి.ఆర్.డి.ఏ. సదరం విభాగం అధికారులు పి. పరమాత్మ, రవి క్రిష్ణ, సదరం కంప్యూటర్ ఆపరేటర్ శైలజ తదితరులు పాల్గొన్నారు.

దొమ్మరకాలనీలో చేతిపంపులకు మరమ్మతు



నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ 66వ డివిజన్ పరిధి హసన్‌పర్తి దొమ్మర కాలనీతో పాటు సమీప కాలనీలో రెండు బోర్లు పనిచేయడం లేదని సంబంధిత కాలనీ వాసులు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన డివిజన్ ఏఈ దొడ్డపాటి హరికుమార్ ఆదేశాల మేరకు కార్పొరేషన్ సిబ్బంది శుక్రవారం సంబంధిత కాలనీలలో రెండు బోర్లు రిపేర్ చేయించి కాలనీవాసుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. దీంతో కాలనీవాసులు డివిజన్ ఏఈ హరికుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

100శాతం ఉత్తీర్ణత సాధించాలి : ఏఓ



నవతెలంగాణ-శాయంపేట

ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కషి చేయాలని ఏవో గంగజమున అన్నారు. మండలంలోని గోవిందాపూర్ గ్రామ శివారులోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం, తహరాపూర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు జరుగుతున్న ప్రీ ఫైనల్ పరీక్షలను శుక్రవారం ఆమె సందర్శించి పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉదయం 8:30 నుండి 9:30 వరకు, సాయంత్రం 4:45 నుండి 5:45 గంటల వరకు ప్రత్యేక క్లాసులు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించినట్లు తెలిపారు. ఈనెల 5 నుండి 12 వరకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రీఫైనల్ పరీక్షలు జరుగుతున్నట్లు తెలిపారు. మండల గెజిట్ ఆఫీసర్లకు ప్రీ ఫైనల్ పరీక్షల పర్యవేక్షణకు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ మాధవి పాల్గొన్నారు.

ఘనంగా ఎన్ఆర్ఐ వీడ్కోలు వేడుకలు



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎర్రగట్టుగుట్ట క్రాసురోడ్డు ఎన్ఆర్ఐ జూనియర్ కళాశాల వీడ్కోలు వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ చైర్మన్ శోభారెడ్డి, డైరెక్టర్లు రాజుకుమార్, నూనావత్ శ్రీనివాస్, గట్టయ్య, రవీందర్‌రెడ్డిలు జ్యోతి ప్రజ్వళన చేసి వేడుకలను ప్రారంభించిమాట్లాడారు. మారుతున్న కాలానికనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపర్చుకుంటేనే భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రమశిక్షణను అలవర్చుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్ర మాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.



భారత దేశ కీర్తిని దశదిశలాచాటిన మాజీ ప్రధాని పీవీ





నవతెలంగాణ-భీమదేవరపల్లి

మాజీ ప్రధాని దివంగత పీవీ నరసింహారావు కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇవ్వడం పట్ల పీవీ స్వగ్రామం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామస్తులు శుక్రవారం సాయంత్రం సంబరాలు జరుపుకున్నారు పార్టీలకతీతంగా పివి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు చాలా సంవత్సరాలుగా పివికి భారతరత్న ఇవ్వాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఆ కల నేడు నెరవేరడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు.

ఎల్కతుర్తి : పీవీకి భారతరత్న పట్ల హర్ష వ్యక్తం చేసిన మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ వి.లక్ష్మి కాంతారావు, హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ మాట్లాడుతూ మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ.నరసింహారావు భారత దేశ కీర్తి ప్రతిష్టలను ఉన్నత స్థాయికి చేర్చారని భారత ప్రభుత్వం పీవీ నరసింహారావు కు భారతరత్న ప్రకటించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ, పీవీ బహుభాషా కోవిదుడని, గొప్ప పరిపాలన దక్షుడని శాసనసభ్యునిగా, పార్లమెంటు సభ్యునిగా ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా ప్రధానమంత్రిగా ఎన్నో పదవులను నిర్వహించాలని పదవులకు వన్నె తెచ్చారని, మచ్చలేని జీవితాన్ని గడిపారని ప్రశంసించారు. నాడు మైనారిటీ ప్రభుత్వాన్ని ఐదేళ్లపాటు నడిపి తన రాజకీయ చాణక్యత ప్రదర్శించారని అన్నారు. నాడు అప్పుల ఊబిలో కూరుకుపోయిన భారతదేశాన్ని తన ఆర్థిక సంస్కరణలతో, అభివద్ధి విషయంలో పరుగులు పెట్టించారని, నాడు పీవీ తీసుకున్న నిర్ణయాల వల్లనే నేడు అభివద్ధి సాధ్యం అవుతోందని గుర్తు చేసుకున్నారు. పివీ తీసుకున్న నిర్ణయాల ఫలితంగా నేడు భారతదేశం అన్ని రంగాల్లో అభివద్ధి విషయంలో దూసుకు పోతోందని, సరళీకత ఆర్థిక విధానాలు ప్రవేశ పెట్టడం ద్వారా పారిశ్రామిక రంగంలో ఎన్నో పెట్టుబడులు వచ్చాయని, తద్వారా కోట్లాదిమందికి ఉపాధి అవకాశాలు వచ్చాయని అన్నారు. పివి లేని ఆధునిక భారతదేశాన్ని మనం ఊహించుకోలేమని పేర్కొన్నారు. పివి కి తమ కుటుంబంతో ఎంతో అనుబంధం ఉందని, ఆయన స్వగ్రామం భీమదేవరపల్లి మండలం వంగర నాడు హుజురాబాద్, నేడు హుస్నాబాద్ నియోజకవర్గం లో ఉండడం, పీవీ మన ప్రాంత ముద్దుబిడ్డ కావడం మనందరికీ గర్వకారణమని అన్నారు. ఇది మొత్తం ప్రపంచమే గర్వించదగ్గ నేత అని కొనియాడారు. పీవీకి దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

మాజీ ప్రధాని పీవీకి భారతరత్న గర్వకారణం

నర్సంపేట : మాజీ ప్రధాని పీవీ.నర్సింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించడం గర్వకారణమని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ కార్యాలయంలో మాట్లాడుతూ తెలంగాణ ముద్ద బిడ్డ, బహుబాషా కోవిదుడు, మాజీ ప్రధాని పీవీకి కేంద్ర ప్రభుత్వం అత్యున్నతమైన అవార్డుకు ఎంపిక చేయడం ఆనందంగా ఉందన్నారు. దేశం ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న సంక్లిష్టకరమైన పరిస్థితిలో దక్షణాది రాష్ట్రానికి చెందిన తొలి వ్యక్తి దేశ ప్రధానిగా పీవీ పదవీ బాధ్యతలు చేపట్టి ఈ దేశానికి దిశ, దశను చూపారని తెలిపారు. భాతర ప్రభుత్వం అత్యున్నతమైన భారతరత్న అవార్డును ఇచ్చి గౌరవించడం స్వాగతీస్తున్నామన్నారు. అంతటి మహెూన్నతమైన వ్యక్తి నర్సంపేట మండలం లక్నెపెల్లి గ్రామంలో జన్మించడం గర్వంగా ఉందన్నారు. ఢిల్లీలో తెలంగాణ బిడ్డను అవమానకరంగా చూస్తున్నారని నాడు గుర్తించలేదని, పీవీ చివరి యాత్ర కూడా చాల అవమానకరంగా చేశారని తెలిపారు. పీవీకి భారతరత్నతో తగిన గుర్తింపు ఇవ్వాలని మాజీ సీఎం కేసీఆర్ నాడు మొట్టమొదటి సారిగా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించారని తెలిపారు. అసెంబ్లీలో తీర్మానం బలపర్చే గొప్ప అవకాశం తనకు రావడం సంతృప్తినిచ్చిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తదుపరి పీవీ జయంతిని, వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తుందని గుర్తు చేశారు. పీవీకి భారతరత్న రావడం మరింత గౌరవాన్నిచ్చిందని వ్యాఖ్యానించారు.

వేలేరు : మండల కేంద్రం వేలేరులోని ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన మాజీ ప్రధాని, ఆర్థిక సంస్కరణ వేత్త పీవీ నరసింహారావుకు భారతరత్న రావడం పట్ల మండల ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, మేధావులు హర్షం వ్యక్తం చేసి, శుక్రవారం సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేలేరు పాఠశాలకు దేశవ్యాప్తంగా పేరు తీసుకువచ్చిన పీవీ నరసింహారావు మన పాఠశాలలో ప్రాథమిక విద్యను అభ్యసించడం వేలేరు ప్రాంత బిడ్డలుగా మనందరికీ గర్వకారణమని అన్నారు. మనమందరం గర్వించవల్సిన విషయమని కొనియాడుతూ వేలేరు అంబేద్కర్ సెంటర్లో బాణసంచా పేల్చి స్వీట్లు తినిపించుకున్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు, వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్, వార్డు మెంబర్ బైరి అనిల్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కారం శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అక్కల ప్రశాంత్,రణధీర్ రెడ్డి, సోషల్ మీడియా ఇంచార్జ్ సలీంమాలిక్ , శ్రీకాంత్, సంపత్, ఖాసీం, అందె రాజు, అజయ్, శివప్రసాద్, వెంకన్న, అఖిల్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సుబేదారి : పీవి.నర్సింహారావు కు భారత రత్న అవార్డు పొందడం తెలుగు ప్రజలకు దక్కిన గౌరవం అని తెలుగుదేశం వరంగల్ పార్లమెంటు పార్టీ అధ్యక్షుడు అర్షనపల్లి విద్యాసాగర్ రావు అన్నారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి బహుభాషా కోవిదులు,తెలంగాణ రాష్ట్ర ముద్దుబిడ్డ , భారత దేశ ప్రధానమంత్రి పివి నరసింహారావు భారతదేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్న పురస్కారాన్ని కేంద్ర ప్రభుత్వము ప్రకటించడాన్ని హర్షం వ్యక్తం చేస్తున్నామని, అభినందిస్తున్నామని తెలుగుదేశం వరంగల్ లో పార్లమెంటు పార్టీ అధ్యక్షుడు అర్షనపల్లి విద్యాసాగర్ రావు అన్నారు. ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని అభివద్ధి పథంలో నడిపారని,భూసంస్కరణలు అమలు చేశారని విద్యాసాగర్ రావు కొనియాడారు. పివి నరసింహారావు కు భారతరత్న అంటే తెలుగు ప్రజలు, భారత ప్రజలు అందరూ గర్వించాలని అన్నారు. పివి నరసింహారావు సేవలు గుర్తించినందుకు ఈ సందర్భంగా భారత ప్రధాని







నరేంద్ర మోడీకి ప్రత్యేక అభినందనలు, కృతజ్ఞతలు తెలుపుతున్నాన్నారు.

రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయండి





నవతెలంగాణ- హనుమకొండ

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈనెల 11, 12 తేదీలలో ఖమ్మం పట్టణంలో జరిగే రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ, ఉపాధ్యాయులు విద్యాభిమానులు, మేధావులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్ నుండి కలెక్టరేట్ వరకు ఉపాధ్యాయులు టి పి టి ఎఫ్ జెండాలు ,పోస్టర్లతో బైక్ ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ప్రభుత్వం ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, కామన్ స్కూల్ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాలని విద్య అంతా ఒకే గొడుగు కిందికి తీసుకువచ్చి అందరికీ సమానమైన విద్య అందించాలని ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ బైకు ర్యాలీలో పాల్గొన్న టి పి టి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నన్నెబోయిన తిరుపతి, రాష్ట్ర కార్యదర్శి రావుల రమేష్ జిల్లా అధ్యక్షులు ముత్యాల రఘుపతిలు మాట్లాడుతూ అంతరాలు లేని విద్య ప్రభుత్వ బాధ్యత ప్రజల హక్కు అనే ప్రధాన అంశంగా , కామన్ స్కూల్ విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టాలని డిమాండ్ తో ఈ సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. సమావేశాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో నటరాజ్, బిల్ల సుబ్బారావు, పిల్లల జయప్రకాష్, చంద్రగిరి లక్ష్మయ్య , గొడిశాల రమేష్ , కుమారస్వామి,రాజేంద్రం, చక్రునాయక్, భీమల్ల సారయ్,సతీష్ ప్రకాష్, రాధాకృష్ణ, లకుం భాస్కర్, కొమురయ్య ,శంకర్‌రెడ్డి, బిక్షపతి, అత్తె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కమలాపూర్ : టిపిటిఎఫ్ రాష్ట్ర విద్య వైజ్ఞానిక జయప్రదం చేయాలని టి పి టి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నన్న పోయిన తిరుపతి అన్నారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండలంలోని అంబాల, శ్రీరాములపల్లి, మాదన్నపేట, శనిగరం ఉన్నత ,ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులతో సమావేశాలు ఏర్పాటు చేసి, రాష్ట్ర మహాసభల గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫిబ్రవరి 11, 12 తేదీలలో ఖమ్మంలో జరిగే రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలకు ఉపాధ్యాయులు , మేధావులు, విద్యావంతులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రోజా రాణి, శ్రీధర్, ఉపాధ్యాయులు అత్తె శ్రీనివాస్, రవి ప్రసాద్ , భద్రయ్య, రమేష్ శర్మ,శ్రీరాములు , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ఎఫ్ఎంసీ కంపెనీ లక్ష్యం

నవతెలంగాణ-భీమదేవరపల్లి/హసన్‌పర్తి



రైతు సంక్షేమమే ఎఫ్ఎంసీ కంపెనీ లక్ష్యమని కంపెనీ డివిజనల్ మేనేజర్ త్రిలోచ న్‌రెడ్డి అన్నారు. భీమదేవరపల్లి మండలం బోల్లోనిపల్లిలో ఎఫ్ఎంసీ వారి ఎస్‌పీఐ డే కార్యక్రమాన్ని పురస్కరించుకొని మొక్కజొన్న క్షేత్రంలో ఎఫ్ఎంసీ కొరాజిన్, ఫెర్టెరా ఫలితాలను పరిశీలించారు. బోల్లోనిపల్లితో పాటు చుట్టుపక్కల గ్రామ రైతులు ఈ పంట క్షేత్ర ప్రదర్శనలో పాల్గొని వాటి యొక్క ఫలితాలతో పాటు ప్రస్తుతం పంటలకు సోకే కత్తెరపురుగు నివారణ గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ సేల్స్‌హెడ్ మంగపతి, మార్కెటింగ్ మేనేజర్ మణిచందర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటీవ్ రాఘవేంద్ర, సీఎస్ఐఓ కందుకూరి సాయికుమార్, రైతులు పాల్గొన్నారు.

పండ్ల మొక్కలతో అధిక లాభాలు

నవతెలంగాణ-శాయంపేట



రైతులు వాణిజ్య పంటలతో పాటు అంతర పంటగా పండ్ల మొక్కలను పెంచినట్లయితే అధిక లాభాలు పొందవచ్చని ప్రజ్వల్ సొసైటీ పియు మేనేజర్ ప్రియాంకరెడ్డి అన్నారు. ప్రజ్వల్ సొసైటీ ఆధ్వర్యంలో పండ్ల మొక్కలను సబ్సిడీపై మండలంలోని శాయంపేట, పత్తిపాక, కాట్రపల్లి గ్రామాల్లోని రైతులకు శుక్రవారం పీయూ మేనేజర్ ప్రియాంకరెడ్డి 500 మామిడి మొక్కల ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వల్ సొసైటీ క్షేత్ర సిబ్బంది అక్కల రమేష్, షేక్ గౌస్, భానుమతి, ప్రశాంత్, రవిచందర్, రాంబాబు, రైతులు పాల్గొన్నారు.

లిక్కర్‌బాసుల తీరుతో జీపీ ఆదాయానికి గండి



నవతెలంగాణ-రాయపర్తి

వైన్ షాప్ నిర్వాహకుల లేక ప్రభుత్వ నిబంధనల అగాంతకుల అన్నట్లుగా ఉంది మండల కేంద్రంలోని వైన్ షాపుల నిర్వాహకుల వ్యవహారం. మండల కేంద్రంలో అక్షయ, కార్తీక్, వెంకటేశ్వర అనే మూడు వైన్ షాపులు ఉండగా నిర్వాహకులు స్టిక్కర్ చాటున లిక్కర్ దందాను ప్రొఫెషనల్ ఎక్సైజ్ అధికారుల కనుసన్నుల్లో జోరుగా సాగుతుందనేది ఓపెన్ సీక్రెట్... ఇదిలా ఉండగా రెండు నెలలు ముగిసినప్పటికీ కూడా వైన్ షాప్ నిర్వాహకులు రాయపర్తి గ్రామపంచాయతీలో పర్మిషన్ తీసుకోకపోవడం శోచనీయం. ఫండమెంటల్ రూల్స్ ప్రకారం గ్రామపంచాయతీలో ట్రేడ్ లైసెన్స్ తీసుకొని ప్రభుత్వ నిబంధనల ప్రకారం పన్ను చెల్లించాలి. అలాంటిది నెలలు గడుస్తున్న లిక్కర్ బాసులు నియంతల ప్రవర్తిస్తూ గ్రామపంచాయతీ ఆదాయానికి గండి కొడుతున్నారు. 2020 - 2021 ఫండమెంటల్ ప్రభుత్వ నిబంధన ప్రకారం సంవత్సరంలో వచ్చిన నికర ఆదాయం నుండి 15 శాతం పన్ను గ్రామపంచాయతీకి చెల్లించవలసి ఉంది. అలాంటిది మూడు వైన్ షాపుల నిర్వాహకులు సిండికేటై లిక్కర్ దందా చూసుకుంటున్నారే తప్ప గ్రామపంచాయతీ పర్మిషన్ తీసుకున్న పాపాన పోలేదు.

ఈ విషయంపై నవతెలంగాణ గ్రామపంచాయతీ కార్యదర్శి బెటపెళ్లి రాకేష్ ను వివరణ కోరగా... రెండు నెలలు గడుస్తున్న వైన్ షాప్ నిర్వాహకులు గ్రామపంచాయతీలో పర్మిషన్ తీసుకోలేదు. ఈ విషయంపై నిర్వాహకులకు రెండుసార్లు నోటీసులు జారీ చేయడం జరిగింది. అయినప్పటికీ ఎలాంటి స్పందన లేదు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వైన్ షాప్ నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాము అని ఉపోద్ఘాటించారు. వైన్ షాప్ నిర్వాహకుల తీరుపై స్థానికులు కూడా ఆగ్రహం వ్యక్తం వ్యక్తం చేస్తున్నారు. ఇంతటితో వైన్ షాప్ నిర్వాహకుల ఆగడాలు ఆగుతాయా లేక మరింత ఉద్రిక్తం అవుతాయో చూడాలి.

మాదిగ కుల సంఘం అధ్యక్షుడిగా సౌరం సాంబయ్య

నవతెలంగాణ-హసన్‌పర్తి

పెంబర్తి మాదిగ కుల సంఘం అధ్యక్షుడి (పెద్దమనిషి)గా సౌరం సాంబయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తన నియామకానికి సహకరించిన కుల పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

రికార్డుల నిర్వహణ తీరును పెంచాలి

- అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో



నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని వావిలాల గ్రామపంచాయతీ రికార్డులను రోజు వారీగా పరిశీలించి నిర్వహణ తీరును మెరుగుపరచాలని మహబూబాబాద్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు. శుక్రవారం గ్రామాలలోని మౌళిక వసతుల కల్పనలో భాగంగా చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో నెల్లికుదురు మండలంలోని వావిలాల గ్రామాన్ని సందర్శించి గ్రామపంచాయతీ కార్యాలయం, అంగన్వాడి కేంద్రం, మండల ప్రాథమిక ఉన్నత పాఠశాల, పాఠశాలలోని మరుగుదొడ్లు, మధ్యాహ్న భోజన పథకం, నర్సరీ, వైకుంఠధామంల నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా జీపీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు.టాక్స్‌కలెక్షన్‌పై వివరాలు అడిగి తెలుసుకుని 100శాతం చేపట్టాలన్నారు. గ్రామంలోని మండల ప్రాథమిక ఉన్నత పాఠశాల సందర్శించి అంగన్వాడీ కేంద్రం పనితీరును పరిశీలించారు. మరుగుదొడ్లు మధ్యాహ్న భోజన పథకం కార్యక్రమాలను పరిశీలించి నర్సరీని సందర్శించి నిర్వహణ పెంచాలని సూచించారు. ప్రధానంగా ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషాద్రి, పంచాయతీ సెక్రెటరీ నాగజ్యోతి, మాజీ సర్పంచ్ బొల్లేపల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
శనివారం | ఫిబ్రవరి 10, 2024 | www.navatelangana.com

పాలకుల వైఫల్యంతో అస్తవ్యస్తంగా విద్యావ్యవస్థ..!?

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. రెగ్యులర్ అధికారులు లేక కొంతమంది వ్యక్తుల కనుసైగల్లో కొనసాగుతున్న విద్యా వ్యవస్థకు దిక్కెవరు..? అంటూ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. మరిపెడ మండలంలో మొత్తం పాఠశాలలు 99 ఉండగా ప్రైమరీ పాఠశాలలు 81, మండల పరిషత్ పాఠశాలలు 8, జిల్లా సెకండరీ ఉన్నతపాఠశాలలు 10, కేజీబీవీ 1, మోడల్ స్కూల్ 1, గిరిజన ఆశ్రమ పాఠశాల 1, మహాత్మ జ్యోతిరావు పూలే గురుకులం 1 ఉన్నాయి. మరిపెడ మండలంలో ప్రాథమిక పాఠశాలలు కేవలం 62 మాత్రమే పనిచేస్తున్నట్లు ప్రభుత్వ లెక్కల ప్రకారం తెలిసింది, ఇందులో 20 ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు లేక విద్యార్థులతోనే విద్య వ్యవస్థ కొనసాగుతున్నట్లు సమాచారం, ప్రభుత్వ పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీలకు చెందిన పేద పిల్లలు మాత్రమే విద్యార్థులు చదువుకుంటున్నారు. పాలకుల కుట్రపూరితంగా వ్యవహరించిన తీరు వల్లనే గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కావాలనే ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా 35 పాఠశాలను ఎంపిక చేసుకున్నప్పటికీ నిధులు మంజూరు చేయకుండా పనులను పూర్తి చేయకుండా పేద పిల్లలకు అన్యాయం చేశారని పలు పాఠశాలకు చెందిన విద్యా కమిటీల నుంచీ విమర్శలు వస్తున్నాయి. అంతేగాక మండలంలో సుమారు 35 పాఠశాలలు ఉపాధ్యాయులు లేక మూతపడడం సిగ్గుచేటని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. మిగతా పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉంటే షిఫ్ట్ సిస్టంలో పనిచేస్తున్నాట్లు ఆయా గ్రామాలకు చెందిన విద్యా కమిటీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన మధ్యాహ్నం భోజనం అందిస్తూన్నా ఇంగ్లీష్ మీడియం ప్రారంభించినప్పటికీ ప్రభుత్వం పాఠశాల హాజరుశాతాన్ని పెంచకుండా నిర్లక్ష్యం చేయడం వెనక దాగున్న ఆంతర్యం ఏమిటో అర్థం కావటం లేదంటూ పలువురు విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రభుత్వ విద్యపై నిర్లక్ష్యం చేయడంపట్ల జిల్లా అధికారుల తీరుపై

- రెగ్యులర్ ఎంఈఓ లేక కుంటుపడుతున్న విద్యారంగం..!



మండల ప్రజలు మండిపడుతున్నారు.బడ్జెట్లలో కోట్ల రూపాయలను పిల్లలకు నామాత్రంగా ఖర్చు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికీ కొన్ని పాఠశాలలో పాఠ్యపుస్తకాలు రాని పరిస్థితి ఉందంటే విద్య వ్యవస్థ ఏ విధంగా నిర్వీర్యం అవుతుందో దాన్ని బట్టి మనం అర్థం చేసుకోవచ్చుటున్నారు. డిప్యూటీషన్లో పేరుతో పనిచేస్తున్న ఉపాధ్యాయుల పరిస్థితి దారుణంగా ఉందని పలువురు ఆరోపించారు. చివరికి ఆ టీచర్లు ఎక్కడ పనిచేస్తున్నారని పరిశీలిస్తే కనిపించడం లేదంటూ విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. పేరుకే బయోమెట్రిక్ ఉన్నప్పటికీ సిఆర్పిల చేతివాటంతో నత్త నడకన సాగుతుందని దానికి తోడు రాజకీయ నాయకుల అండదండలు ఉండటంతో ప్రభుత్వ విద్యమొత్తం వెనుకడుగు వేస్తుందన్నారు. జిల్లా అధికార యంత్రాంగం స్పందించి మరిపెడలో విద్యారంగంలో జరుగుతున్న దోపిడిని అరికట్టి, విద్యావ్యవస్థను మెరుగుపరచాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

కాంప్లెక్స్ స్కూలు వ్యవస్థ రద్దు చేయాలి :

సిహెచ్.ప్రభాకర్ రావు, ఉపాధ్యాయులు



మండలంలోని విద్య వ్యవస్థ మెరుగుపడాలంటే కాంప్లెక్స్ స్కూలు వ్యవస్థను రద్దుచేసి మండల స్కూలు వ్యవస్థ పునరుద్ధరించాలన్నారు. ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, విద్యార్థులకు పాఠాలు బోధించే స్వేచ్ఛ ఉపాధ్యాయులకు ఇవ్వాలన్నారు. రికార్డుల పేరుతో ఉపాధ్యాయుల కాలమంతా రికార్డుకే పరిమితం అవుతుందన్నారు. అన్ని రకాల విద్యా విధానాన్ని ఒకే గొడుగు కిందికి తీసుకురావాలని సూచించారు.ప్రైవేటు పాఠశాలకు పర్మిషన్లను తగ్గించి, ప్రభుత్వ విద్య మెరుగుపరచాలన్నారు.

ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలి :

విద్యార్థి సంఘం నేత పి.వీరబాబు



గత అనేక ఏళ్ల నుండి ఎంఈఓ పోస్టు ఖాళీగా ఉండి విద్య వ్యవస్థ కుంటుపడుతున్న నేపథ్యంలో ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలన్నారు. నూతన భవనాలు ఏర్పాటు చేయాలనీ ఉపాధ్యాయ పోస్టులు భర్తీచేసి సమయానికి అనుగుణంగా పాఠ్యపుస్తకాలు విడుదల చేయాలని, పాఠశాలలో అటెండర్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు కల్పనకు విద్యా శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ఉండకుండా గ్రౌండ్ లెవెల్‌లో వర్క్ చేయాలన్నారు. విద్యా రంగానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించి సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలన్నారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే పీఆర్టీయూ లక్ష్యం

నవతెలంగాణ-బయ్యారం

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే పిఆర్‌టియు లక్ష్యమని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు యద్దనపూడి గాయత్రి, మండలాధ్యక్షుడు రవి అన్నారు. పిఆర్‌టియు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత శ్యామల యాదగిరి జన్మదినాన్ని పిఆర్టియు ఆవిర్భావ దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు వారు తెలిపారు. సంఘ ఆవిర్భావ నుంచి నేటి వరకు ఉపాధ్యాయ సమస్యల పట్ల సంఘం నిరంతరం కృషి చేస్తున్నదని, రాష్ట్రంలోనే అతి పెద్ద ఉపాధ్యాయ సంఘం అయిన పిఆర్టియు సంఘ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు పిలుపు నిచ్చారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మోహన్, పల్లవి, అరుణాదేవి, ధనమ్మ, సుధాకర్, కవిత పాల్గొన్నారు.

పెద్దవంగర : సంఘమే శరణ్యం అది లేకుంటే అరణ్యం అనే నినాదంతో సంఘాన్ని ముందుకు నడిపించడం సంతోషకరంగా ఉందని పీఆర్టీయూ మండలాధ్యక్షుడు గొట్టిముక్కుల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంఆర్సీ కార్యాలయంలో సామల యాదగిరి జయంతిని పురస్కరించుకుని పీఆర్టీయూ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం పీఆర్టీయూ పతాకాన్ని ఆవిష్కరించి, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు వేముల సత్యనారాయణను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి రమేష్ కుమార్‌తో కలిసి మాట్లాడుతూ నేడు ఉపాధ్యాయులు సాధించుకున్న హక్కులు పీఆర్టీయూ కృషి ఫలితమే అని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర, జిల్లా బాధ్యులు సోమయ్య, ప్రభాకర్ రెడ్డి, సురేష్ కుమార్, అంజయ్య, యాకూబ్ పాషా, వెంకన్న, రవి, రాజేష్ కుమార్, శ్రీధర్, ప్రదీప్, సువర్ణ, హైమ, కరుణ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు : పిఆర్‌టియు టిఎస్ 53వ ఆవిర్భావ దినోత్సవం గూడూరు మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండలాధ్యక్షులు ఊకే లక్ష్మయ్య జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మండల నోడల్ ఆఫీసర్ చీర బిక్షపతి మాట్లాడుతూఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడం కోసమే ఏర్పడిన సంఘం పిఆర్‌టియు టీఎస్‌నే అన్ని విధాల కృషి చేసిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మండల వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి చింత బాలయ్య, అయోధ్య పురం గెజిటెడ్ హెడ్మాస్టర్ రవికుమార్, మచ్చర్ల గెజిటెడ్ హెడ్మాస్టర్ మంగీలాల్, కస్తూరిబా గాంధీ ఎస్ఓ సునీత, ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ వాంకుడోత్ రాముడు, అనిల్, కృష్ణమూర్తి, స్వామి, సంపత్ గోపి, అనిత, షహదలి, కంప్యూటర్ ఆపరేటర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు : పిఆర్‌టియు ఆవిర్భావ దినోత్సవం వేడుకను ఘనంగా నిర్వహించినట్లు మండలాధ్యక్షుడు సోంటిరెడ్డి యుగంధర్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయం



లో ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జండా ఆవిష్కరించి సీనియర్ రిటైర్డ్ ఉపాధ్యాయుని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అతిపెద్ద యూనియన్ పిఆర్టియు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కే.శ్రీనివాస్ రెడ్డి, బి.లక్ష్మణ్, రాష్ట్ర కార్యదర్శి బి.సాయిలు, జిల్లా, మండల నాయకులు జనార్ధన్, సుధాకర్, ధనలక్ష్మి, ఫణీంద్ర, సంతోష్, వెంకట్ రెడ్డి, జలీల్, పుష్పలీల తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : మండల విద్యా వనరుల కేంద్రంలో మండలాధ్యక్షులు బీరం జనార్ధన్ రెడ్డి పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1971లో మహబూబాబాద్‌లో సామల యాదగిరి స్థాపించిన పంచాయతీరాజ్ ఉపాధ్యాయ సంఘం అంచలంచలుగా ఎదిగి ఉపాధ్యాయుల సమస్యల సాధన ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు రాపోలు యాకయ్య,రాష్ట్ర ఉపాధ్య క్షులు బండారు నరేందర్, రాష్ట్ర కార్యదర్శి కక్కెర్ల రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు కుర్న హరినాథ్, మండల ఉపాధ్యక్షులు ఉమేశ్వర్, వీరభద్రం, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ,శ్రీనివాస్, నిరంజన్, శంకర్, కోటేశ్వర్, ఉపేందర్, సయ్యద్, లక్ష్మణమూర్తి, సుజాత, ప్రమీల, రజిత, జ్యోతిశ్రీ పాల్గొన్నారు

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రంలోని ప్రగతి పబ్లిక్ స్కూల్లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నామని ఆ పాఠశాల కరస్పాండెంట్ గొట్టిముక్కుల ఆది రెడ్డి తెలిపారు. శుక్రవారం విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా డీఈవోగా భూక్య ప్రశాంత్ కుమార్, ఎంఈఓగా జాటోతూ గీత, ప్రధానోపాధ్యాయులుగా సంధ్య, ఉపాధ్యాయులుగా జి.స్వాతి, ఐషు, సువార్త, అంజలి, నికిత, ఆగ్నేయ, రాంబాబు, రాకేష్ వ్యవహరించారు. ఈ సందర్భంగా ఒక్కరోజు ఉపాధ్యాయ వ్యవహరించిన హెచ్‌వి.ఆగ్నేష్ మాట్లాడుతూ పాఠాలు తోటి విద్యార్థులకు బోధించడం పట్ల సంతోషంగా ఉందని తెలిపారు. మాకు పాఠాలు బోధించే గురువులకు జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జీ.వనిత, కరస్పాంటెండెంట్ గొట్టిముక్కుల ఆది రెడ్డి, అనిత, మానస, శాహిన, స్వాతి, శ్వేత, వజీద, స్రవంతి, పాఠశాల ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.



టిపిటిఎఫ్ పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-గూడూరు

టిపిటిఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలనిజిల్లా కార్యదర్శి మహబూబ్ అలీ, మండల అధ్యక్షులు సోమరవి అన్నారు. శుక్రవారం గూడూరు మండల కేంద్రంలో జడ్పీపీఎస్ బాలుర పాఠశాలలో ఎమ్మెన్వో చీర బిక్షపతి టిపిటిఎఫ్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 11,12న ఖమ్మంలో జరిగే రాష్ట్ర ద్వితీయ విద్యా,వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఊకే శ్రీనివాస్, మేడ జగ్గయ్య, నర్సయ్య ఆదినారాయణ, మమత, శ్రీనివాసరావు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.